# కర్నూలు । నంద్యాల వార్త

2 సెప్టెంబర్, 2022 | శుక్రవారం | పేజీలు 4


## యువకునిపై హోంగార్డు విచక్షణా రహిత దాడి..

- ప్రేమజంటకు సహకరించాడనే నెపంతో దాడి..
- తీవ్రంగా గాయపడ్డ యువకుడు
- పోలీస్ స్టేషన్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన
- యువకునికి న్యాయం చేస్తామని పోలీసుల హామీ
- హోంగార్డుపై సస్పెన్షన్ వేటు

మంత్రాలయం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: సమాజంలో ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడాలి ్సన పోలీసులే ప్రజల పాలిట రౌడీలుగా మారుతున్నారు. ప్రజలపై ఎవరైనా దాడికి పాల్పడితే కాపాడాలని పోలీసుల వద్దకు వెళ్తారు. అయితే పోలీసులే ప్రజలపై దాడులకు పాల్పడితే ఎవరికి చెప్పుకోవాలి. ఇటువంటి సంఘటనే మండల పరిధిలోని మాధవరం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల మేరకు గ్రామానికి చెందిన వాల్మీకి సామాజిక వర్గానికి చెందినఒ అబ్బాయి, గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన ఓ అమ్మాయి ఇరువురు ప్రేమించుకొని నాలుగు రోజుల క్రితం గ్రామం వదలి వెళ్ళిపోయారు. వారు ఇరువురిని పట్టుకోవాలనే ఉద్దశంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా ప్రేమించుకున్న ఇరువు రికి సహకరించాడన్న నెపంతో పోలీసులు నాగరాజు, గుంటెప్పలను మాధవరం పోలీస్ స్టేషన్‌కు రావాలని పోలీసులు తెలిపారు. అయితే బుధవారం నాగరాజు తల్లి ఆకస్మి కంగా మృతి చెందింది. తల్లి అంత్యక్రియల్లో నాగరాజు పాల్గొని గురువారం పోలీస్ స్టేషన్‌కు వస్తామని నాగరాజు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఉదయం నాగరాజును విచారణ నిమిత్తం కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అప్పటికే గుంటెప్ప పోలీస్ స్టేషన్‌లో ఉన్నాడు. అయితే పోలీస్ స్టేషన్‌లో హోంగా ర్డుగా విధులు నిర్వహిస్తున్న హనుమంతు నాగరాజు, గుంటెప్పలపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డాడు. కాళ్ళతో తన్ని, లాఠీతో యువకుడిని చితకబాదినట్లుకుటుంబ సభ్యులు తెలిపారు. ఈ దాడిలో నాగరాజు కాళ్ళకు, పక్కటెముకలకు బలమైన గాయాల య్యాయి. తల్లి మృతి చెందినది అన్న కనికరం

2లో



## ప్రయార్టీ భవన నిర్మాణాలు.. వేగవంతం చేయండి

**-విడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్**

**నంద్యాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రయార్టీ భవనాల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేసేందుకు జిల్లాకలెక్టర్ ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని రాష్ట్రపంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ కోన శశిధర్ సూచించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్, పంచాయితీరాజ్ ఎస్ఇ రాంమోహన్, డిపిఓ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ఇ మనోహర్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సంకల్పం, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్ఆర్ హెల్త్‌క్లిని క్‌లు, డిజిటల్ లైబ్రరీలు తదితర భవనాల పురోగతిపై చర్చించారు. స్థల సమస్య ఉన్నచోట ప్రత్యామ్నాయ స్థలాలు అన్వేషించాలని ఏ ఒక్క భవనని ర్మాణం బిలో బేస్‌మెంట్‌స్థాయిలో ఉండకూడదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ 16 వైయస్ఆర్ హెల్త్‌క్లి నిక్‌లను ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల అనుసంధాన కారణంగా తొలగింపునకు ప్రతిపాదనలు సమర్పించామని తెలిపారు. కొలిమిగుండ్ల మండలంలో ఇటిక్యాల, కనకాద్రిపల్లెలో రైతు భరోసా కేంద్రం, సచివాలయ నిర్మాణాలు కోర్టు స్టేటస్‌కో ఉన్న కారణంగా ప్రతిపాదనలు సమర్పించామని తెలిపారు. జిల్లాలో 1083 ప్రయార్టీ భవనాల నిర్మాణాలకు సబంధించి ఇప్పటివరకు 671 భవనాలు పూర్తి అయ్యాయన్నారు. ఇందులో 269 సచివాలయాలు 131 రైతు భరోసా కేంద్రాలు, 22 వైయస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లు పూర్తిచేసినట్లు తెలిపారు. సిమెంట్, ఇసుక, కంకర కొతర లేకుండా సంబంధింత అధికారు లను అప్రమత్తం చేశామని పనులు పురోగతి జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వచ్చారండి.. వెళ్ళారండి తనిఖీ అధికారులు..!

- కోట్ల రూపాయలు టర్నవర్ ఉన్న దుకాణాలు వీరికి కనిపించవు
- పైసా బోణి కొట్టని దుకాణాలలో అధికారుల హడావుడి
- తనిఖీకి వస్తున్నట్లు భడా దుకాణాలకు ముందస్తు సమాచారం
- ఎరువుల దుకాణాలు అంత సవ్యంగా ఉన్నాయా కలెక్టర్ ఆశ్చర్యం..!



**నందికొట్కూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** రైతన్న సాగు చేసుకునే పంటలకు నాణ్యమైన ఎరువులు, క్రిమిసంహార్మక మందులు అందించాలనే ఉద్దేశ్యంతో ఫర్టిలైజర్స్ దుకాణాలపై ప్రత్యేక విజిలెన్స్ అధికారులు మరియు వ్యవసాయశాఖ అధికారులు తనిఖీలు చేయడం సహజం. కాని అధికారులు తనిఖీలకు వచ్చారండి వెళ్ళారండి అనే రీతిలో కొనసా గడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. నందికొట్కూరులో దాదాపు 30 నుండి 40 దాకా ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ దుకాణాలు ఉన్నాయి. అంతే కాక గ్రామాలలో సైతం అమ్మకాలు జరుగుతున్నాయి. సంభంధిత అధికారులు తనిఖీలకు వచ్చే సమాచారం ముందుగానే భడా దుకాణాల వారికి చేరవేయడం వచ్చిన తరువాత ఎంతో హడావిడిగా పైసా భోణి కూడా కొట్టని చిన్న చిన్న దుకాణాలపై దాడులు చేసి బిల్లు బుక్‌లు లేవు, నోటీసు బోర్డు లేదు, కొన్ని మందుల పేరుతో 10 రోజులు సంభంధిత స్టాప్‌సేల్ అంటు నోటీసులు ఇచ్చి వెళ్ళడం ఇక్కడ అనవాయి తీగా వస్తున్నది. ముందుగా సమాచారం అందుకున్న భడా దుకాణాల దారుల మాత్రం కోట్ల రూపాయల వ్యాపారం లావాదేవీలు జరుపుతు ఎన్ని సమస్యలు అక్కడ ఉన్న అధికారులను ప్రసన్నం చేసుకొని తమ వైపు వారు కన్నెత్తికూడ చూడకుండ భారీ మొత్తాలు చేతులు మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తు న్నాయి. ఇటీవలే స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతు ఎరువుల దుకాణాలను తనిఖీలు చేస్తున్నారా, ఎలా చేస్తున్నారు. సమాచారం ఇచ్చి వెళుతున్నారా ఆకస్మికంగా వెళుతన్నారా ఎన్ని కేసులు నమోదు చేశారని లేక అంత సవ్యంగా ఉందా అని అడగడం విశేషం. వర్షాలు పడక అంతంత మాత్రమే వచ్చిన పంటకు గిట్టుబాటు ధరలేక నష్టపోతున్న రైతన్నలకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందేలా చూడాల్సిన అధికారులు నామ మాత్రపు తనిఖీలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు నిత్యం చూస్తున్నాము. పట్టణంలో పలు దుకాణాల్లో ఎలాంటి అనుమతులు లేని ఎరువులు, ఫెస్టిసైడ్స్ మందులు అమ్మకాలు చేస్తు కొన్న రైతులకు ఎలాంటి బిల్లులు కాని మందుల కంపెనీ వివరాల సమాచారం కూడ ఇవ్వరు. రైతు తన ఆర్థిక పరిస్థితి కారణాలతో అప్పుతో మందులు తీసుకోవడం వలన దుకాణాదారు లను ఏమి ప్రశ్నించలేని ఇరకాటంలో బిల్లులు అడగ లేక మౌనం పాటించాల్సి వస్తుందని, సంభంధిత అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్థిస్తే మాకు ఇలాంటి పరిస్థితులు రావని ఓ రైతు అన్నారు.

## నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా.. చర్యలు తీసుకోవాలి..ఎస్పీ

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 01 ప్రభాతవార్తః** ఎమ్మిగనూరులో వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశించారు. గురువారం శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణం, రూరల్ లో జరిగే వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని, వినాయక విగ్రహాలు ఊరేగింపుగా నిమజ్జ నానికి వెళ్లే దారులను పరిశీలించారు. పోలీసు శాఖతో పాటు, మునిసిపాలిటీ, రెవిన్యూ, విద్యుత్, అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకుని బ్యారికేడింగ్, క్రేన్లు, ఈతగాళ్లను, లైటింగ్ ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా సరిపడ పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో ఎటువంటి అపశ్రుతులు , పొరపాట్లు జరకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకొవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఆదోని డిఎస్పీ వినోద్, మునిసిపల్ కమిషనర్ కృష్ణ, తహశీల్దార్ జయన్న, ఎమ్మిగనూరు సిఐలు మధుసుధన్ రావు, మంజునాథ్‌లు, ఎస్ఐ మస్తాన్ వలి ఉన్నారు.



## వడ్డీ కాసురులు..!

- ఎమ్మిగనూరులో యధేచ్ఛగా అనధికార ఫైనాన్స్‌లు
- పేద ప్రజల అవసరాలు, బలహీనతలే పెట్టుబడిగా.. వడ్డీ వ్యాపారులు
- అధిక వడ్డీలతో మోసపోతున్న అమాయక ప్రజలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి







**ఎమ్మిగనూరు ప్రభాతవార్తః**

ఫైనాన్స్..ఈపేరు వింటేనే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రజల అవసరాన్ని అసరాగా చేసుకుంటున్న కొందరు అధిక వడ్డీకి అప్పు ఇస్తూ..ఆస్తులు తాకట్టు పెట్టుకుంటున్నారు. ఆ అప్పు చెల్లించలేని పక్షంలో తాకట్టు పెట్టిన ఆస్తులను జప్తు చేసుకుంటున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో ప్రైవేట్, డైలీ ఫైనాన్స్ మాఫియాగా మారాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలను అధిక వడ్డీలతో పిప్పి చేస్తున్నాయి. ఫైనాన్స్ సంస్థలకు అనుమతి అటు ఉంచితే.. అదుపులేని వడ్డీతో వ్యాపారం సాగిస్తున్నారు. వీరి బారిన పడుతున్న పేదలు ఇళ్లు, భూములు గుల్ల చేసుకుంటున్నారు.

2లో

## డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ..

**పత్తికొండ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డిఎస్పీ కార్యాలయాన్ని, వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపిఎస్ గురు వారం పరిశీలించారు. ఇందులో భాగంగా గుత్తి-ఆదోని బైపాస్‌లో (పార్వతీకొండ ఎదురుగా)ఉన్న హంద్రీనీవా సుజల(హెచ్ఎన్ఎస్ఎస్) స్రవంతి కాలువను పరిశీలించి పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. అలాగే వినాయక నిమజ్జన ఘట్టాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖతో పాటు గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్, ఎక్సైజ్, విద్యుత్, అగ్నిమాపక శాఖలు సమన్వయంతో గట్టిగా పనిచేయాలన్నారు. బ్యారికే డింగ్, క్రేన్లు, ఈతగాళ్లను, లైటింగ్ ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండ ప్రజలకు అసౌకర్యం కలుగకుండ పోలీసు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎస్పీ వెంట పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు, రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి, టౌన్ సిఐ మురళీమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



## న్యాయమైన పరిహారం కోసం రైతుల ధర్నా..

- గంటకుపైగా రోడ్డుపై బైఠాయించిన రైతులు
- స్తంభించిన కర్నూలు..కోడుమూరు రాకపోకలు
- మాన్యం భూములకూ పరిహారం చెల్లించాలని డిమాండ్
- న్యాయం జరగకపోతే ఆత్మహత్యలే శరణ్యమన్న బాధితులు
- కల్లూరు తహశీల్దార్ హామీతో ఆందోళన విరమణ



**కర్నూలు జిల్లా పరిషత్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** చెన్నై-సూరత్ జాతీయ రహదారి నిర్మాణంలో భూమి కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించా లని కోరుతూ బాధిత రైతులు గురువారం కర్నూలు నగర సమీపంలోని పెద్దపాడులో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. రైతులకు నా ్యయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని భీష్మించారు. ఆర్‌డిఒ, కలెక్టర్ వచ్చి తమకు నా ్యయం చేస్తామని హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తా మని నినాదాలు చేశారు. రైతులు పెద్ద ఎత్తున్న రోడ్డుపై బైఠాయించి ధరా ్న చేయ డంతో కర్నూలు - కోడుమూరు రహదారి స్తంభించిపోయింది. గంటపాటు వాహనాలు ఎక్కడిక్కడి నిలిచిపోయాయి. అనంతరం అక్కడికి చేరుకున్న కల్లూరు తహశీల్దార్ రమేష్‌బాబుతో తమ గోడును వెళ్లబుచ్చుకు న్నారు. చెన్నై నుంచి సూరత్ వెళ్లే విధంగా నిరి ్మంచే జాతీయ రహదారి కోసం అధికారులు భూ సేకరణ చేస్తున్నట్లు రైతు లకు నోటిసులు అందజేశారన్నారు. కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, దిన్నెదేవర పాడు, కర్నూలు మండలం మునగాలపాడు గ్రామ రైతులకు ఎకరాకు రూ.90 లక్షల పరిహారం చెల్లిస్తున్నట్లు నోటిసులో పేర్కొన్నారన్నారు. కానీ పెద్ద పాడు, పందిపాడు, లక్ష్మీపురం, ఎ.నాగలా పురం, ఏ.గోకులపాడు, నెరవాడ తదితర గ్రామాల రైతులు భూములు కోల్పోతున్న రైతులకు కేవలం రూ.16 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నట్లు నోటీసులు ఇవ్వడం బాధకర మన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలోని భూములకే కోటి రూపాయల పరిహారం ప్రకటించి కేంద్ర ప్రభుత్వం కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని గ్రామాలకు అతి తక్కువగా రూ. 16 లక్షలు ప్రకటించడం లో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కార్పొరేషన్ పరిధిలోని కోట్ల విలువ చేసే భూములకు తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కల్లూరు తహశీల్దార్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ విషయంను పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లారని, రైతులకు పరిహారం విషయంలో ఎన్ని రకాలుగా పెంచవచ్చో ఆ విధంగా ప్రయత్నించి చెల్లించేలా తాను కూడా కృషి చేస్తామన్నారు. పరిహారం పెంచే దానిపై 15 రోజుల్లో తగిన నా ్యయం చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. అనంతరం రైతులు డిమాండ్ల తోకూడిన వినతి పత్రంను తహశీల్దార్‌కు అందజేశారు. అనంతరం నాగలాపురం, ఉల్లిందకొండ, కోడుమూరు ఎస్ఐలు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ధర్నాలో పెద్దపాడు మాజీ సర్పంచి ఎస్. శ్రీధర్‌రెడ్డి, కల్లూరు సింగిల్‌విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, పెద్దపాడు రైతులు రాంమోహన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గిడ్డయ్య, ఎల్లయ్య, శివ తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## ప్రతి డాక్టర్ భాధ్యతాయుతంగా.. ప్రజలకు సేవలు అంధించాలి

**- నిధులు తెప్పించే భాధ్యత నాది : ఎమ్మెల్యే**



**నందికొట్కూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** చికిత్స కోసం వచ్చే ప్రజలకు ఆస్పత్రిలో పని చేసే ప్రతి ఒక్కరు భాధ్యతాయుతంగా వారికి సేవలు అంధించాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. గురవారం ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగిన అభివృద్ది కమిటీ సమావేశానికి చైర్మన్‌గా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సంధర్భంగా వైద్యాధికారి డా.రాయుడు పలు సమస్యలు తెలిపారు. డెంగ్యూ వ్యాధి, మలేరియా వంటి వ్యాదుల పరీక్షలకు పరికరాలు, మరి కొన్ని సమస్యలు తెలుపగా స్పంధించిన ఎమ్మెల్యే సంభంధిత జిల్లా అధికారితో చర్చించగా వెంటనే పరిష్కారిస్తానని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆస్పత్రి భవనాన్ని ఆయన పరిశీ లించారు. అస్పత్రికి కొంత మేర రోడ్డు గేట్ వేసేందుకు నిధులు లేవని నాభార్డు నిధులు ఒకసారి వచ్చాక ఇక ఇవ్వరని, దాదాపు రూ.10లక్షల వరకు కావాలని కాంట్రాక్టర్‌కు సంభంధించిన వ్యక్తి చెప్పడంతో ఎమ్మెల్యే స్పంధిస్తు ఎమ్మెల్యే నిధుల నుండి రూ.5లక్షలు ఇస్తానని మిగిలిన మొత్తం మీరే భరించాలని వెంటనే పనులు పూర్తి కావాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్.ప్రసాద్‌నాయక్, యం.డి.ఓ. శోభారాణి, స్టాఫ్ నర్స్ భువనేశ్వరీ, ల్యాబ్ టెక్నిషన్ సత్యనారాయణ, సి.ఐ. ఓబులేష్, ఎస్సై యన్.వి.రమణ, సభ్యులు శ్రీకాంత్‌గౌడ్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ భవనాలు ప్రారంభమెన్నడో..!

- మండలంలో రెండుచోట్ల దాదాపు పనులు పూర్తి
- ప్రారంభానికి చొరవచూపని అధికారులు
- ఆలస్యమైతే మరమత్తులకు గురయ్యే అవకాశం



**తుగ్గలి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజల ముంగిటకు సేవలందించాలనే లక్ష్యంతో సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ప్రతి సచివాలయానికి సుమారు 11మంది ఉద్యోగులను నియమించి ప్రతి గ్రామంలో సచివాలయం, ఆర్‌బికె కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులను ప్రారంభించడం జరిగింది. మండలంలో రెండుచోట్ల సచివాలయ భవనాల నిర్మాణాలు దాదాపు పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు అన్ని వసతులతో సచివాలయాలను నిర్మించినా ఎందుకు ప్రారంభించడం లేదంటూ పలువురు విమర్శిస్తున్నారు. తుగ్గలి మండలం రాంపల్లిలో ప్రస్తుతం సచివాలయ కార్యకలాపాలను ఒక ఇంటిలో నిర్వహిస్తున్నారు. చెన్నంపల్లిలో పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహిస్తు న్నారు. రాంపల్లిలో సచివాలయ సిబ్బంది ఇరుకు గదుల్లోనే తమ విధులను నిర్వహిస్తు న్నారు. అయితే రాష్ట్రప్రభుత్వం నిర్మిస్తున్న సచివాలయ శాశ్వత భవనాల నిర్మాణం పూర్తయ్యాయి. అయినప్పటికీ ప్రారంభానికి మాత్రం నోచుకోలేదంటూ ఆ గ్రామాల ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. సచివాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు కేటాయించి వీటిని నిర్మించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులో జాప్యం వల్లే ప్రారంభానికి నోచుకోవడం లేదని తెలుస్తోంది. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన సచివాలయాల భవనాలు ప్రారంభం ఆలస్యమైతే అవి మరమత్తులకు గురయ్యే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా వీటి ప్రారంభానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆగ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## గంగా సుతయ.. గణాధీశాయ..

- వక్రతుండాయ..నమోస్తుతే..
- దండాలయ్యా..ఉండ్రాలయ్యా..
- ఘనంగా వినాయక విగ్రహాల ప్రతిష్టాపనలు..

**కోసిగి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** "గంగా సుతుడు..దేవ దేవతలకు ఆరా ధ్యుడు గణాధీశ్వరుడు వినాయకుడు..ఏ కార్యం ప్రారంభించినా తొలి పూజ గణనాధునికే. ఆయన అనుగ్రహం పొందితే ఆ కార్యం జయమవుతుంది. సాక్షాత్తు విధాత సైతం సృష్టి ప్రారంభానికి ముందు గణపతిని పూజించినట్లు 'రుగ్వేదం' చెబు తోంది. అలాంటి వినాయకుడి జన్మదినం 'భాద్రపద శుద్ధ చవితి' రోజున జరుపుకునే వినాయక చవితి పండుగను బుధవారం జిల్లా మొత్తం సంబరంగా జరుపుకు న్నారు.. గత రెండు సంవత్స రాలుగా కరోనా ప్రభావంతో ఆంక్షలు విధించడంతో గణపతి ఉత్సవాలు నిర్వ హించలేకపో యారు.. కానీ ఈ సారి ఉత్స వాలకు ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో ప్రతి వీధిలో వివిధ రూపాల్లోని భారీ విఘ్నే శ్వరుడి ప్రతిమలను ప్రతిష్టించి పూజలు చేసారు. కనులు మిరిమిట్లు గొలిపే రీతిలో తాత్కాలిక మండపాలు ఏర్పాటు చేసారు. దేదీప్యమానంగా విద్యుత్ కాంతు లతో గణపతి మండపాలును అలంకరిం చారు. బై బోలో గణపతి మహారాజుకు జై గణపతి బప్ప మోరియా అంటూ భక్తులు భక్తావేశాలతో ప్రార్థించారు".. గ్రామ గ్రామాన ఆధ్యాత్మిక శోభ.. పార్వ తీనంద నుడి రాకతో పులకించిన భక్త జనం..ఆది పూజల దేవుడు.. ఆ బాల గోపాలానికి ఆరాధ్యుడై..భక్త జనకోటిచే కీర్తింపబడుతూ గణనాధుడు వాడవాడలా కొలువుదీరి విశేష పూజలు అందుకుంటున్నాడు.. దండా లయ్యా.. ఉండ్రాలయ్యా.. దయ ఉంచ య్యాదేవా.. అంటూ వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో బుధవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో గజకర్ణుడు కొలువుదీ రాడు.. తాము చేసే ప్రతి శుభకార్యాలకు ఏలాంటి విఘ్నాలు కలుగరాదని, అంతా మంచి జరగాలని భక్తులు వేడుకున్నారు.. "గణపతి బొప్ప మోరియా"అంటూ అత్య ంత భక్తి శ్రద్దలతో భజనలు చేసారు. ఈ సందర్భంగా యువక మండలి సభ్యులు ఊరంతా వేడుకలు చేసుకున్నారు..



## చట్టానికి తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే, తెదేపా ఇంచార్జ్ మీనాక్షినాయుడు**

**ఆదోని రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఆహార భద్రత చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని మాజీ ఎమె ్మల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మీనాక్షినాయుడు అన్నారు. గురువారం రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాల మేరకు టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు టిడిపి సీనియర్ నాయకులతో కలిసి స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు నిరసన చేపట్టి తహశీల్దార్ వెంకటలక్ష్మికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022ఏప్రిల్ నుండి రేషన్ పంపిణీకి అయ్యే ఖర్చు రూ.2205కోట్లు కాగా అందులో కేంద్రం భరించేది రూ.1,417కోట్లు అంటే రాష్ట్ర మొత్తంగా మూడు నెలలకు భరించేది రూ.787కోట్లు మాత్రమేనని ఆ మాత్రం సొమ్ము భరించేందుకు జగన్‌రెడ్డి వెనుకాడుతూ పేదలకు బియ్యాన్ని దూరం చేస్తున్నారన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని పంపిణీ చేయకుండ పేదవాడి కడుపుకొట్టి ఆ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో సొమ్ము చేసుకుంటుందన్నారు. పేదలకు పంచాల్సిన 2వేల కోట్లు విలువ చేసే 5,65లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పక్కదారి పట్టించారన్నారు. అలాగే తన అనుయయులకు చెందిన కాకినాడ పోర్టు ద్వార ఆఫ్రికా దేశాలకు అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప, లక్ష్మినారాయణ, బోయ వెంకటేష్, జయరాం, సజ్జత్‌హుసేన్, బి విరుపాక్షి, యల్లప్ప, బోయ రవి, రామకృష్ణ, ఇంతియాజ్, అల్తాఫ్, గోనబావి గోపాల్, కల్లుబావి మల్లి, శ్రీదేవి, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



# వడ్డీ కాసురులు..

(మొదటి పేజీ తరువాయి)
వడ్డీ వ్యాపార సంస్కృతి ఎమ్మిగనూరు పట్టణంలో చాపకింద నీరులా విస్తరిస్తోంది. ఎదుటి వారి అవసరం, కష్టాలను ఆసరాగా చేసుకొని వడ్డీ వ్యాపారులు నూటికి రూ.10 వరకు వడ్డీ వసూల్ చేస్తూ అప్పులిస్తున్నారు. నిబంధనల ప్రకారం చలానా చెల్లించి రిజి స్ట్రేషన్ శాఖ ద్వారా అనుమతులు, రెవెన్యూ కార్యాలయం నుంచి లైసెన్స్ పొందిన తర్వాతే వడ్డీ వ్యాపారం చేయాలి. కానీ అనధికారికంగా చిట్టీలు నిర్వహిస్తున్న వారిపై రిజిస్ట్రాల్ ఆఫ్ చిట్స్ వారు నిఘా పెట్టకపోవడంతో నిర్వాహకులు ఆడిందే ఆట..పాడిందే పాటగా కొనసాగుతోంది. ఫలితంగా పేద, మధ్య తరగతి ప్రజలు, చిరు వ్యాపారులు వ్యక్తిగత, కుటుంబ అవసరాలు, బలహీనతలే పెట్టుబడిగా వడ్డీ వ్యాపారులు అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

**- ఎక్కువగా వీధి వ్యాపారులే..**

ఎమ్మిగనూరు పట్టణంలో అధిక మంది వీధి వ్యాపారులు ఆర్థిక ఇబ్బందులతో డెయిలీ ఫైనాన్స్‌ల వద్ద అప్పులు చేస్తున్నారు. ఖాళీ ప్రామిసరీ నోట్లపై సంతకాలు పెట్టి అప్పులు తీసుకుంటున్నారు. దందా దెబ్బతింటే తీసుకున్న అప్పుకంటే మూడింతలు ఎక్కువ రాసి వారిపై వడ్డీ వ్యాపారులు ఒత్తిడి తెస్తారు. నూటికి కొంతమంది రూ.10 వరకు వడ్డీ వసూల్ చేస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వెయ్యి అప్పుగా తీసుకుంటే రూ.100 పట్టుకోని రూ.900 ముందుగానే వడ్డీని పట్టుకోని ఇస్తారు. ఇందుకు ఖాళీ చెక్కులు, ప్రామిసరినోట్లు, తెల్లకాగితాలపై సంతకాలు తీసుకుంటున్నారు.

**-నిబంధనలు తుంగలో తొక్కి..!**

ఫైనాన్స్ నిరా ్వహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలి. తాము నిర్వహిస్తున్న ఫైనాన్స్ పేరిట జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అదే పేరున పాన్‌కార్డు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్, పాన్‌లతో బ్యాంకులో సంస్థ పేరున ఖాతా ప్రారంభించాలి. వీటితో పాటు మండల తహశీల్దార్ తో ఏటా మనీ లెండింగ్ లైసెన్స్ సర్టిఫికెటు తీసుకోవాలి. ఏటా మునిసిపాలిటీకి, కార్మికశాఖ కార్యాలయంలో కూడ పన్ను చెల్లించాల్సి ఉంది. ఏడాదికోసారి చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా ఆడిటింగ్ చేయించి ఆదాయపు పన్ను శాఖకు తాము చేసిన వ్యాపారం పై పన్ను చెల్లించాలి. తప్పని సరిగా పాన్ కార్డుతో పాటు ఆదాయపు పన్ను దాఖలు చేయాలి. ఈ నిబంధనలు పాటిస్తున్న ఫైనాన్స్ నిర్వాహకులు ఏ ఒక్కరు కూడ లేరని సమాచారం. గుట్టుచప్పుడుగా అవసరమున్న వారికి అప్పులు ఇస్తే వడ్డీల మీద వడ్డీలు వసూలు చేస్తున్న వ్యాపారులు ఎంతోమంది ఉన్నారు ఎమ్మిగనూరులో.

**- ఆదాయపన్ను శాఖ ఏం చేస్తోంది..?**

నిబంధనల ప్రకారం చేబదులుగా అప్పు ఇస్తే అనుమతి అవసరం లేదు. వ్యాపారంగా చేస్తే మాత్రం లైసెన్స్ ఉండాలి. కానీ ఎమ్మిగనూరులో అప్పు ఇస్తున్న ఫైనాన్స్ సంస్థలు ఎలాంటి అనుమతి లేకున్నా..ఆదాయ పన్ను శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కోట్లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నా..ఆదాయపన్ను శాఖ ఎందుకు పట్టించుకోవడం లేదో అంతుచిక్కని ప్రశ్నగా మారింది. కోట్లల రూపాయలు లావాదేవిలు జరుగుతున్నా కనీసం లక్ష కూడ ఆదాయపన్ను చెల్లించడం లేదని సమాచారం. ఇలాంటి అనధికార ఫైనాన్స్‌లపై అధికారులు నిఘా ఉంచి అధిక వడ్డీలకు కళ్లెం వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బైక్,బొలెరో ట్రాలీ వాహనం ఢీ.. -యువకుడు మృతి

**ఆదోని,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** ఆదోని-ఆలూరు రోడ్డులో జాతీయ రహదారి 167పంజరపోల్ టర్నింగ్ వద్ద బైక్,బొలెరో వాహనం ఢీకొని జాఫర్(22)అనే యువకుడు మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే శంకర్‌నగర్‌కు చెందిన జాఫర్ వృత్తిరీత్యా సెంట్రింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. హోండా యూనికార్న్ ద్విచక్ర వాహనంలో పట్టణం నుంచి తిరుగు ప్రయాణంలో పంజరపోల్ క్రాస్ వద్ద 8గంటల సమయంలో ఎదురుగా వస్తున్న ఏపి39టిఎం0983నంబరు గల బొలెరో ట్రాలీ వాహనం ఢీకొని తీ వ్ర గాయాలపాల య్యాడు. ప్రమాదాన్ని చూసిన నివాసేతర ప్రజలు అంబులెన్స్‌కు ఫోన్ చేసినా ప్రమాదం జరిగిన సుమారు 50ని॥లపైన అంబులెన్స్ వచ్చేసరికి ప్రాణం పోయింది. శంకర్‌నగర్ కాలనీకి చెందిన రంజా అనే మహిళకు జాఫర్ నాల్గో కుమారుడు తండ్రి కూడా లేదు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆ కుటుంబంలో ఈ సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు,స్థానికులు అంబులెన్స్‌కు ఫోన్ చేసినా,ఏ బండి ఆపినా గాయపడిన వ్యక్తి తీవ్ర రక్తస్రావంలో ఉండేసరికి ఎవరు ఎక్కించుకుపోయేసరికి కొద్దిసేపటికే ప్రాణం పోయింది. అంబులెన్స్ సుమారు 8.30గంటలపైన వచ్చి ఆసుపత్రికి తరలించేలోగా ప్రాణం పోయింది మీ అబ్బాయి ఇకలేడు అనే వార్త విన్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఇదిలావుండగా ప్రమాదం జరిగిన వెంటనే బొలెరో డ్రైవర్ పరారయ్యాడు.

## వినాయక నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన ఎస్పీ

**ఆదోని రూరల్,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :**
ఈ నెల 4వ తేదీన పట్టణంలో జరిగే వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపిఎస్ గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా చిన్నహరివాణం దగ్గర ఉన్న ఎల్ఎల్‌సి కెనాల్‌ను పరిశీలించి ఎల్ఎల్‌సి కెనాల్‌ను పరిశీలించి పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ఎస్పీ మాట్లాడారు. అలాగే పోలీసు అధికారులకు,ఇతర శాఖల అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. వినాయక నిమజ్జన ఘట్టాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. పోలీసు శాఖతో పాటు మున్సిపాలిటీ అధికారులు, రెవెన్యూ,ఇరిగేషన్,ఎక్సైజ్,విద్యుత్,అగ్నిమాపక శాఖలు సమన్వయంతో గట్టిగా పనిచేయాలన్నారు. బ్యారికేడింగ్,క్రేన్లు,ఈతగాళ్లను,లైటింగ్ ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండ ప్రజలకు అసౌకర్యం కలుగకుండ పోలీసు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ వెంట ఆర్డీఓ రామకృష్ణారెడ్డి,డిఎస్పీ వినోద్‌కుమార్,తహశీల్దార్ వెంకటలక్ష్మి,సిఐలు విక్రమసింహ,మహేశ్వర్‌రెడ్డి,గుణశేఖర్‌బాబు,పార్థసారధి,ఇస్పి ఎస్ఐ విజయలక్ష్మి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన ఉపాధ్యాయులు

**పత్తికొండ,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు ఉద్యోగ ఉపాధ్యాయులు పత్తికొండ మండలంలో సెప్టెంబరు 1న గురువారం పెన్షన్ విద్రోహ దినం అంటూ పట్టణంలో స్థానిక నాలుగు స్థంబాల మండపం వద్ద నిరసన తెలియజేస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.ఎస్‌టియు రాష్ట్ర నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, రామ్మోహన్‌రెడ్డి,సుంకన్నలు మాట్లాడుతూ సిఎం జగన్ పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ మూడేళ్లు గడిచినా కమిటీలతో కాలయపన చేసి చేతులు ఎత్తేశారన్నారు.ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అడిగితే అక్రమ అరెస్టులు,కేసులు నమోదు చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడం అన్యాయమ న్నారు. సిపిఎస్ రద్దు చేసేంతవరకు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఎస్‌టియు నాయకులు బలరాముడు, బీరప్ప, పెరవలప్ప, మారుతి, జాకీర్, హుసేన్,రాజేష్, చంద్రశేఖర్, ఆవుల నారాజ్,చెన్నకేశవులు,తదితరులున్నారు.

## సిసియస్ రద్దు కోరుతూ రెవన్యూ కార్యాలయం వద్ద దర్నా..

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** ఉద్యోగ ఉపాధ్యాయులు సిసియస్ రద్దు కోరుతూ స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట దర్నా చేపట్టారు.అలాగే ఉపాధ్యాయులు నల్ల బ్యార్జీలతో నిరసన తెలిపారు. గురువారము కోవెలకుంట్ల పట్టణంలో రెవెన్యు కార్యాలయం ఎదుట ఎపి యన్‌జిఓ సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గువ్వల రామకృష్ణారెడ్డి స్థానిక సంఘం నాయకుఉల మునిస్వామి నేతృత్వంలో దర్నా చేపట్టారు. అలాగే ఉపాధ్యాయుల తరుపున గంగుల వెంకట శివప్రసాదరెడ్డి నేతృత ్వంలోనల్లబ్యార్జీలతో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన జేఏసీ నాయకులు

**పత్తికొండ,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** పత్తికొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట జేఏసీ నాయకులు సాయిబాబా,ట్రెజరీ రమణ,దూదేకొండ రమేష్,రామదాసు,వీఆర్వో సంఘం జిల్లా నాయకులు నాగేంద్రలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉదో ్యగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు,పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయకుండా ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరన్నారు.ఉద్యోగులను చిన్నచూపు చూస్తున్న వైఎస్ జగన్‌హన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు రవికుమార్, బాలునాయక్, చిన్నహుల్తి బాషా,రామదాసు,వీరేష్,రాజలింగప్ప,రుక్సా నబేగం,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా యువకుడు మృతి

**హాలహర్వి,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** హాలహర్వి గ్రామానికి చెందిన సుతారి మల్లప్ప(25)అనే యువకుడు అనుమానస్పదంగా మృతిచెందాడు. వివరాల మేరకు సుతారి ఎల్లికార్జున,సఫారీ భీమమ్మల కుమారుడు సుతారి మల్లప్ప బెంగళూరులోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా విధులు నిర్వహిస్తూ జీవనం సాగించేవాడ న్నారు. మూడురోజుల క్రితం వినాయక పండుగ సందర్భంగా తన స్వగ్రామమైన హాలహర్వికి వినాయక వేడుకల్లో పాల్గొని సంతోషంగా జరుపుకోవాలని వచ్చాడని వినాయకుడిని చూడడానికి నాకొడుకు వెళ్లాడని ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు ఉదయం 11గంటలకు పొలం పక్కన ఉన్నవారు నీ కుమారుడు చనిపోయాడని ఫోన్ చేసి చెప్పడం జరిగిందని తల్లిదండ్రులు వాపోయారు. హుటాహుటిన తల్లిదండ్రులు, బంధువులు అక్కడికి చేరుకుని తన కొడుకుని చూసి లబోదిబోమంటూ కన్నీరు మున్నీరయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. బంధువుల ఆరోపణ మేరకు కేసు దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

## బోర్లకు మీటర్లు బిగించడం అన్యాయం

**పత్తికొండ,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** వ్యవసాయ రైతుల బోర్లకు మీటర్లు బిగిస్తే దానికి వ్యతిరేకంగా జైలుకైనా వెళ్లడానికి సిద్ధమని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి కేంద్రం రాష్ట్రాల పై రుద్దడం అన్యాయమన్నారు.దీనిని తెలంగాణ రాష్ట్రంతోపాటు మరికొన్ని రాష్ట్రాలు వ్యతిరేకించి అమలు చేయడంలేదని కాని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుపరచడం అన్యాయమ న్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే కార్యక్రమాన్ని ఆపివేయాలని యధావిధిగా రైతులకు ఉచితంగా విద్యుత్‌ను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులందరిని సమీకరించి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.అనంతరం 106చెరువులకు హంద్రీనీవా ద్వారా నీళ్లు మళ్లించాలని ఆయన కోరారు.పందికోన రిజర్వాయర్ కింద కుడి,ఎడమ కాలువలను పూర్తిచేసి సాగు, తాగునీరు అందించాలని ఆయన కోరారు.లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్ద ఈరన్న,రాజాసాహెబ్, రామచంద్ర, పులిశేఖర్, రామాం జనేయులు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## యువకునిపై హోంగార్డు విచక్షణా రహిత దాడి..

**(మొదటి పేజీ తరువాయి)** కూడా లేకుండా తన కుమారునిపై హోంగార్డు దాడి చేసినట్లు నాగరాజు తల్లిదండ్రులు ఆరోపించారు.స్టేషన్‌లో ఉన్న ఎస్ఐ,కానిస్టేబుళ్ళు మాత్రం ఎటువంటి దాడి చేయలేదు.ఉన్నతాధికారులకు లేని ఆవేశం హోంగార్డుకు ఎందుకని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మెరుగైన వైద్యం నిమిత్తం నాగరాజును ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే డాక్టర్లు కర్నూలు ఆసుపత్రికి తరలించాలని సూచించారు.పోలీసులు మాత్రం నాగరాజును కర్నూలుకు తీసుకెళ్ళకుండా రాయచూరుకు తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మా అబ్బాయిని రాయచూరుకు ఎలా తీసుకెళతారంటూ మాధవరం సర్కిల్‌లో ఆందోళన చేపట్టారు.సుమారు గంటపాటు ఆందోళన చేపట్టడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది.సిఐ భాస్కర్,ఎస్ఐలు వేణుగోపాల్‌రాజు,చంద్రలు కుటుంబ సభ్యులతో మాట్లాడి రాయచూరు నుండి నాగరాజును మరళా ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించడంతో పరిస్థితి సద్దుమణిగింది.విచక్షణా రహితంగా యువకులపై దాడికి పాల్పడిన హనుమంతుపై పోలీస్ ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసేందుకు రంగం సిద్దమైనట్లుతెలిసింది.ఏదిఏమైనా హోంగార్డు యువకునిపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడడం దారుణమైన చర్యగా ప్రజలు అభివర్ణిస్తున్నారు.సుమారు పది సంవత్సరాలుగా హోంగార్డుగా మాధవరం స్టేషన్‌లోనే విధులు నిర్వహిస్తున్నారు.

## ఆటోడ్రైవర్‌ను బెదిరించి ....రూ. 2 వేలు తస్కరణ

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** పాధికనగర్‌కు చెందిన షెక్ ఉశేన్‌బాష అనే వ్యక్తిని అక్బర్ అలియాస్ కట్టర్, మరో ఇద్దరు కలిసి బెదిరించి రూ.2 వేలు తస్కరించి వెళ్లిపోయిన నిందితులపై తాలూక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మల్లికార్జున కేసు నమోదుచేశారు. బుధవారం సాయంత్రం ఆటో నడుపుతున్న క్రమంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రి దగ్గర తన ఆటోలో ప్రయాణిస్తున్నప్రయాణికులను దించారు. అక్కడే ఉన్న అక్బర్ అలియస్ కట్టర్, మరో ఇద్దరు ఆటో డ్రైవర్‌ను నీతో మాట్లాడాలి అని అదే ఆటోలో ముగ్గురు ఎక్కారు. పొన్నాపురం కాలనీ రైల్వేట్రాక్ వద్ద తీసుకెళ్లి కత్తులుచూపిస్తు బెదిరించి రూ. 2 వేలు బలవంతంగా లాక్కొని తస్కరించి వెళ్లారని ఎస్ఐ తెలిపారు. ఈమేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుకు ముగ్గరిపై కేసునమోదుచేసి కేసు దర్యాప్తు చేపట్టారు.

## 'వాడవాడలా కొలువు దీరిన బొజ్జ గణపయ్యలు'

**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** గణపతి ఉత్స వాల్లో బాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో వాడవాడలా బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. ప్రత్యేకంగా అంకరించిన మండపాల్లో వినాయకుల ప్రతిమలను వేద మంత్రోచ్చరణల మధ్య ప్రతిష్టించారు. మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని పెద్దమ్మ వీధిలో వైసీపీ యువనేత, సాయినాథ మినరల్స్ ఈడి పేరం నందకిశోర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు అయా గ్రామాల్లోని వీధుల్లో వెలసిన వినాయక ప్రతిమలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడికి అత్యంత ప్రీతికరమైన పిండివంటలు, ఇతర సామాగ్రిని నైవేద్యంగా పెట్టి గణపతి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున వినాయకుల ప్రతిమల వద్దకు చేరుకొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.

## తాసిల్దార్ పదవి బాధ్యతల స్వీకరణ...

**కల్లూరు,సెప్టెంబర్,01,ప్రభాతవార్త :** గతకొన్ని నెలలుగా కల్లూరు ఎమ్మార్వో ఆఫీస్ నందు రెగ్యులర్ తాసిల్దార్ లేకపోవడంతో కల్లూరు మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.ఈవిషయం పై కలెక్టర్ స్పందించి గతంలో కల్లూరు బాధ్యతలు నిర్వహించిన టీవి రమేష్ బాబును మరల కల్లూరు తాసిల్దారిగా నియమించడంతో గురువారం టీవి రమేష్ బాబు పదవి బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

## వసుధ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** నంద్యాల డివిజన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగ అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామ రాజు ఆర్థిక సహకారంతో వెలుగోడుకు చెందిన సత్యనారాయణకు ఆరోగ్య పరిస్థితి బాగలేనందున్న వారికి రూ.20వేల ఆర్థిక సహాయం స్థానిక ఆర ్యవైశ్య భవన్‌లో అందజేశారు.అలాగే బనగానపల్లె పట్టణానికి చెందిన స్వాతి అనే అమ్మాయికి నర్సింగ్ కోర్సు కొరకు రూ.5వేలు చొప్పున ఆర్థి క సహాయం అందించడం జరిగింది.ఇద్దరికి కలిసి రూ.25వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.అనంతరం వసుధ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గతంలో కూడా వసుధ ఫౌండేషన్ తరుపున విద్యార్థులకు పుస్తకాలు మరియు ఉపకార వేతనాలు అలాగే కరోనా సమయంలో 8మందికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.దీనికి సహకరించినటువంటి పెండేకంటి రమన్‌కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్ననన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు ఎస్ఎస్ఎం,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎస్.శివచంద్రయ్య,బనగానపల్లె మండల అధ్యక్షులు పసుపల నాగేంద్రకుమార్,మాజీ మండల అధ్యక్షులు మధుసూదన్,ఆర్గనైజేషన్ సెక్రటరీ భరతుడు,జంగంశెట్టి,గుండా రవికుమార్,నల్లగట్ల వెంకటేశ్వర్లు,గుండా శ్రీనివాసులు,నూకల విజయ్ కుమార్,బచ్చు మధుసూదన్,నల్లగట్ల శివయ్య,శివరాజు,గుంట్ల కృష్ణమూర్తి మరియు వసుధ ఫౌండేషన్ సభ్యులు,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మల్లారెడ్డి,హెడ్‌మాస్టర్ నాగరాజు,కైప పక్కీరరెడ్డి, నగేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని ఉపవిద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులకు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని 8వ తేది నుంచి జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. 1 సంవత ్సరం నుంచి 19 సంవత్సరంలోపు గల విద్యార్థులక అన్ని మేనేజ్‌మెంట్ యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాల్స్‌కు పాఠశాలల్లో కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ వారి సహకారంతో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను ఎలాంటి రుసుం లేకుండా విద్యార్థులకు అందజేస్తారన్నారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో అమలుచేసే విధానం గురించి సంబంధిత వైద్యఆరోగ్యశాఖ వారికి నివేదిక అందించాలి. నులిపురుగుల మాత్రల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ సాధారణంగా ఉండవు. నామమాత్రంగా కొందరిలో కొద్దిసేపు మాత్రమే కనిపిస్తాయి. ఈకార్యక్రమం రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం కాబట్టి అన్ని పాఠశాలల యాజమాన్యాలు, కళాశాల అధ్యాపకులు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మాట తప్పి..మడమ తిప్పిన ముఖ్యమంత్రి..

**- సిపిఎస్ ఉద్యోగులు నిరసన**

**ఆస్పరి,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** అధికారంలోకి రాగనే వారంరోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని హామీ ఇచ్చిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాటతప్పి..మడమ తిప్పారని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్ విమరి ్శంచారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు సాయంత్రం యుటిఎఫ్ ఆధ్వర్యంలో నల్లరిబ్బన్ బ్యాడ్జీలు ధరించి టీచర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా మంత్రుల కమిటీ,జిపిఎస్ అంటూ రోజుకొమాట మాట్లాడారన్నారు. జగన్‌కు సిపిఎస్‌పై అవగాహన లేక అలాంటి హామీ ఇచ్చారని ప్రభుత్వ పెద్దలు చెప్పడం మాట తప్పడమే అవుతుందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని తీసేసి కొత్త పెన్షన్ విధానాన్ని అమల్లోకి తెచ్చిన ఈరోజు చీకటిరోజు అని దీనిని పెన్షన్ విద్రోహ దినంగా పరిగణిఇస్తూ నిరసన తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి గోపి,మండల నాయకులు రాముడు,ఆదెప్ప, కృష్ణుడు,రాజు, మోదిన్‌భాష, బసవరాజు, హుసేన్, రామాంజినేయులు, సుంకన్న,వెంకటరాముడు,అల్లెన్న,శివ,రాజు,దర్శన్,లాల్‌లు పాల్గొన్నారు.

## 'ముదురుతున్న కల్వటాల స్థలలా వివాదం'

**- తహశీల్దార్ కార్యాలయం వద్ద భైఠాయించడంతో ఉద్రిక్తత**

**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండలంలోని కల్వటాల గ్రామంలో ఇళ్ల స్థలాల వివాదం రోజురోజుకూ ముదురుతోంది. 1993ఇంటి పట్టాలు పొందిన పాత లబ్దిదారులు తమకు స్థలాలు కేటాయించాలంటూ గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించారు. కొంత మంది కొత్తగా అదే స్థలంలో పట్టాలు వున్నాయంటూ ఆక్రమిస్తున్నారని అధికారులకు చాలా రోజులుగా పిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదంటూ వారు ఆరోపించారు. అధికారుల తీరుపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలంటూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. సుమారు 30మందికి పైగా లబ్దిదారులు తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి, తహశీల్దార్‌తో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తున్నా అధికారులకు పట్టదా అంటూ వారు నిలదీశారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు - కరీం

**- విద్యార్థులకు ఫౌజియా ఫౌండేషన్ అధ్వర్యంలో బ్యాగ్, నోట్ బుక్స్‌లు పంపిణీ**

**వెలుగోడు,సెప్టెబరు1,ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అవలభించినప్పుడు ఎటువంటి శిఖరాలనైన అవలీలా అధిగమిస్తారని ఫౌజీయ కరీం ఫౌండేషన్ చైర్మన్ మాజీ చీఫ్ ఇంజనీర్ కరీం, కర్నూలు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహబూబ్ బాషా అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఫౌజీయ కరీం ఫౌండేషన్ అధ్వర్యంలో చైర్మన్ మాజీ చీఫ్ ఇంజనీర్ కరీం అధ్యక్షతన విద్యార్థులకు బ్యాక్, నోట్ బుక్స్‌లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతు ఇలాంటి కార్యక్రమంలో తనను భాగస్వామ్యలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు దాత ఇచ్చే సహాయసహకరాలు తీసుకొని ఉన్నత చదువులు చదివి జీవితాల్లో రాణించాలన్నారు. కరీం మాట్లాడుతూ గత సుమారు 12 సంవత్సరాల నుండి వెలుగోడు, అత్మకూరు జూనియర్ ఉర్దూ కళాశాలలో విద్యార్థులకు ఉపకారవేతనాలు, బ్యాగ్‌లు, నోట్ స్టేషనరీలు ఇస్తు వస్తున్నామన్నారు. విద్యార్థులలో చాలా మంది ఉన్నత స్థానాలలో ఉండి ఉద్యోగాలు చేస్తుంటే ఎంతో అనందంగా ఉందన్నారు. అనంతరం వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్‌లు మాట్లాడుతూ విదా ్యర్థులతో కోసం ఫౌజియ కరీం ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. కావున విద్యార్థులు అధ్యాపకులు చెప్పిన పాఠాలు విని బాగా చదివి మంచి మార్గాలను ఎంచుకొని ఉన్నత స్థానాలు పొందడానికి శ్రమించాలన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంత సహాయ సహకారులు అందిస్తామన్నారు. అనంతరం కళాశాల కరెస్పాండెంట్ అధితులు విద్యార్థులకు బ్యాగ్స్,నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు సులేమాన్, మాజీ అంజుమన్ అధ్యక్షులు మాలిక్ అహమ్మద్, మొహమ్మద్ ఇక్బాల్, అబూ సాలేహా, జహీర్, అబ్దుల్ రఫీక్, అబ్దుల్ అఫ్రిది, ఇక్బాల్, నసురుల్లా ఖాన్, ఇలియాస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు 2022 పిఆర్సీ రిపోర్టు ట్రెజరిలో తీసుకోవాలి

**నంద్యాల విద్య, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలో వివిధ శాఖల్లో పనిచేసి పదవి విరమణ పొందిన పెన్షనర్లు నంద్యాల ట్రెజరీ కార్యాలయంలో 2022 పిఆర్సీకి సంబంధించిన రిపోర్టును తీసుకోవాలని నంద్యాల అసిస్టెంట్ ట్రెజరీ అధికారి శ్రీనివాసులు తెలిపారు. ట్రెజరీ పరిధిలోని పదవి విరమణ చేసిన వారు సుమారు 4500 మంది ఉన్నారన్నారు. ప్రభుత్వం 2022వ సంవత ్సరానికి నూత పిఆర్సీసిని 2018 జూలై నుంచి నోషనల్ పేరుతో ఉత్తర్వులు జారీచేసింది. దీనికి సంబంధించి ప్రతిఒక్క పెన్షనర్లు ఈనూతన పిఆర్సీ రిపోర్టులో ట్రెజరీకార్యాలయంలో అందజేస్తున్నారని ఆయన తెలిపారు. దూరప్రాంతాల్లో ఉన్న వారు, మంచంపై అనారోగ్యంతో ఉన్నవారు తమ బంధువుల సహాకారంతో విదేశాల్లో ఉన్నవారు తమ బంధువులను, స్నేహితులను కార్యాలయానికి వచ్చి తీసుకుపోయేందుకు కూడ అవకాశం కల్పిస్తున్నామని పెన్షనరు ్ల అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని ఆయన తెలిపారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసనకు దిగిన సిపిఎస్ ఉద్యోగులు

**వెల్దుర్తి,సెప్టెంబర్1,ప్రభాతవార్త :** సిపిఎస్ ఆవిర్భావదినోత్స వాన్ని దుర్దినంగా నిరసిస్తూ యుటిఎఫ్ జిల్లాప్రధానకార్యదర్శి జయరాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయసంఘాల నాయకులు,రెవెనూ ్య ఉద్యోగులు నిరసనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల పాదయాత్రలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయమంటే ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులపై కొరడా ఝులిపిస్తున్నారన్నారు. ప్లకార్డులు చేతపట్టుకొని నిరసన చేశారు.అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు వారు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు రంగన్న, ప్రసాద్, మద్దిలేటి,కిష్టన్న,చిన్నరంగన్న,ప్రవీణ్‌కుమార్(రెవెన్యూ),రాంమోహన్‌రెడ్డి,రామక్రిష్ణ,యల్లక్రిష్ణ,మ్మన్న,మహేష్,సురేష్‌కుమార్,నాగమద్దయ్య,చిన్నయ్య,వెంకటేశ్వర్లు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన కేంద్రబృందం

**వెల్దుర్తి,సెప్టెంబర్1,ప్రభాతవార్త :** మండలంలోని గోవర్దనగిరి,బొంగిదొడ్డి గ్రామపంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పనులను గురువారం కేంద్రబృందం సభ్యులు జలశక్తి అభియాన్‌లో భాగంగా సంతోష్‌కుమార్‌వర్మ,అనిష్‌కుమార్ పరిశీలించారు.వీరు గోవర్దనగిరి ఎర్రన్న కుంట చిన్నచెరువులో, బింగిదొడ్డి గ్రామంలో చెక్‌డ్యాం పూడికతీతపనులను చూశారు.ఆయా గ్రామాల రైతులతో వారు మాట్లాడుతూ ఈ పనుల వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు.ఈ పనుల వల్ల వాననీరు నిల్వ ఉండి మనుషులకు,మూగజీవాలకు త్రాగునీరు,పంటపొలాలకు సాగునీరుగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పథక సంచాలకులు సలీంబాష,ఏపిడి శ్రీవిద్య,ఎంపిడిఓ శ్రీనివాస రావు, ఏపిఓ రాజునాయక్,ఇసి రాజశేఖర్,టిఏలు నాగేశ్వరరెడ్డి, మాణిక్యం, రాధాక్రిష్ణ, క్షేత్రసహాయకులు, ఉపాధిసిబ్బంది కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా పూజలందుకుంటున్న గణపయ్యలు

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలో వినాయక చవితి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు.బనగానపల్లె పట్టణంలో వాడవాడలా వినాయకుల ప్రతిమలను వినాయక చవితి రోజు నిలిపి పూజలు నిర్వహిస్తున్నారు.బనగానపల్లె పట్టణంలో సుమారు 50చోట్ల వినాయకులను నిలిపారు.మండలంలోని చిన్నపెద్ద అన్ని గ్రామాల్లో వినాయకులు కొలువుదీరి పూజలు అందుకుంటున్నారు.పట్టణ గణేష్ ఉత్స వ కమిటీ నిర్వాహకులు డి.వెంకటసుబ్బయ్య,న్యాయవాది మాధవరెడ్డి,నాయకంటి శ్రీకాంత్,మల్లారెడ్డి తదితరులు వినాయక మండపాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ మరియు పోలీసుల సూచనల మేరకు గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో వినాయక విగ్రహాలను నిలపడం వాటికి పూజా కార్యక్రమాలు నిర్వహింపజేయడం జరుగుతుంది.గ్రామీణ ప్రాంతాల్లో మూడవ రోజు అనగా శుక్రవారం,మండల కేంద్రంలో ఐదవ రోజు అనగా ఆదివారం వినాయక నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసులు సూచించడం జరిగింది.ఈ మేరకు వినాయక మండపాల వద్ద ఉదయం,సాయంత్రం పూజలు నిర్వహించడం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన తదితర వాటిని ఏర్పాటు చేశారు.పట్టణంలోని పెండేకంటినగర్‌లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద లడ్డూ ప్రసాదాన్ని లాయర్ బాబు రూ.1.51లక్షలకు వేలం వేశారు.ఇది గతంతో పోలిస్తే ఎక్కువ వేలానికి పోయినట్లు నిర్వాహకులు తెలిపారు.వేలం వేసిన లడ్డూ ప్రసాదాన్ని అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి లాయర్ బాబు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పైపుల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు సహకరించండి

**వెల్దుర్తి,సెప్టెంబర్1,ప్రభాతవార్త :** రైల్వేపోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు సహకరించాలని కర్నూలు ఆర్‌పిఎఫ్ ఎస్సై కల్పన వెల్దుర్తి సిఐ యుగంధర్,ఎస్సై రామమోహన్‌రెడ్డిని కోరారు.ఆమె గురువారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిసమావేశం అయ్యారు. అదేవిధంగా రైల్వేస్టేషన్ కాలనీలో ఉన్న యువకులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేలో జరిగే నేరనియంత్రణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాలు,చట్టవ్యతిరేక పనులు అరికట్టే విషయంలో అందరి సహకారం అవసరమన్నారు.

## గణపయ్యకు వైసీపీ నేత గుండం శేషిరెడ్డి పూజలు

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి మండలంలోని పలుకూరు కోట వీధిలో ఏర్పాటుచేసిన వినాయకుడికి గురువారం పూజలు నిర్వహించారు.అర్చకులు భాస్కరయ్య గుండం శేషిరెడ్డితో పూజలు నిర ్వహింపజేశారు.ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ గణనాథుడు అందరిని చల్లగా చూడాలని,అందరు సుఖసంతోషాలతో ఉండాలన్న ఆకాంక్షతో పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానికులు రాఘువయ్య,కాటసాని కదిరీశ్వర,పుల్లారెడ్డి,జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 6న ఎక్సైజ్ కార్యాలయం వద్ద వాహనాల వేలాలు

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** బనగానపల్లె ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ కార్యాలయ పరిధిలో పట్టుబడిన వాహనాల వేలాలు ఈనెల 6వ తేదిన నిర్వహించనున ్నట్లు ఎక్సైజ్ స్టేషన్ సీఐ ఎన్.సుభాషిణి ఎ.సుభాషిణి తెలిపారు.నంద్యాల ఎన్‌ఫోర్స్ మెంట్ సూపరిటెండెంట్ ఆధ్వర్యంలో బనగానపల్లె ఎన్‌ఫోర్స్ మెంట్ స్టేషన్ వద్ద ఉదయం 10గంటలకు వేలాలు నిర్వహిస్తారని తెలిపారు.ఔత్సాహికులు రూ.3వేలు డిపాజిట్ చెల్లించి రశీదు పొంది వేలంపాటలో పాల్గొనాలని సుభాషిణి తెలిపారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి హామీని నిలబెట్టుకోవాలి

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ,ఉపాధ్యాయ జేఏసీ నేతలు గురువారం బనగానపల్లె తాలుకా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లా తాలుకా కేంద్రాలలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించారని ఇందులో భాగంగా బనగానపల్లె తాలుకా జేఏసీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు,ఏపీజేఏసీ కోకన్వీనర్ బి.మాధవస్వామి,ఏపీఎన్‌జీవో తాలుకా అధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్వర్లు,సెక్రటరీ అల్తాఫ్ ఉసేన్‌లు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వారంలోనే సీపీఎస్ రద్దుచేస్తామని,పెన్షన్ పునరుద్దరిస్తామని హామీ ఇచ్చి నేటికి మూడు సంవత్సరాల కాలం గడిచిపోయిందని అయినప్పటికి ఇంతవరకు సీపీఎస్ విధానం రద్దు చేయకపోవడం దురదృష్టకరమని వారు తెలిపారు.ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని,పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాక ఉద్యోగ,ఉపాధా ్యయ,కార్మికులకు అనేక ఆర్థికపరమైన లావాదేవీలు కరువుభత ్యం,పీఎఫ్,ఏపీజీఎల్ఐ సంపాదిత సెలవులు తదితర ఆర్థికమైన లావాదేవీలను పెండింగ్‌లో పెడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం ఉండడం శోచనీయమని వారు తెలిపారు.ఉద్యోగ,ఉపాధ్యాయుల జీవితాలను దుర్భరమైన పరిస్థితుల్లోకి నెట్టివేసే సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి రాజస్థాన్,ఛతీస్‌ఘడ్ తదితర రాష్ట్రాలు ఉద్యోగుల పట్ల తీసుకున్న నిర్ణయాన్ని తెలుసుకుని ముందుకుసాగాలని వారు తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సీపీఎస్ విధానం రద్దు చేయకపోతే ముమ్మందు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు,మండల అధ్యక్షుడు వెంకటకృష్ణుడు, రాజునాయక్, అనిల్ కుమార్,బ్రహ్మయ్య, శివప్రసాద్, ఫైజుల్లా, ప్రభాకర్‌రెడ్డి, గురునాథం, రామకృష్ణ, సుధీర్, మద్దిలేటి,రఫి,శ్రీనివాసులు,యుగంధర్,రాంమోహన్‌రెడ్డి,శివయ్య,ఖజనా శాఖ ఉద్యోగులు, తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** హిందువులు ఏకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏటువంటి విఘ్నాలు, అటంకాలు లేకుండా కొనసాగాలని తొలిపూజ గణనాధునికి చేస్తారు. స్వామి అనుగ్రహం పొందింతే అన్నికార్యాలు జయం అవుతాయని ప్రగాఢ నమ్మకం, భాద్రపద, శుక్లపక్ష చవితిరోజేనే వినాయకుడి జననం జరిగిందని ఘనాదిపత్యం వచ్చిందే పలుకథలు ప్రచారంలో ఉన్నాయి. అయితే విఘ్నాదిపతిగా గణనాధుడు పూజలు అందుకుంటున్నారు. ఈ వినాయకచవితి పండుగను కుల,మత జాతులకతీతంగా జరుపుకోవడం విశేషం. మండలంలోని అన్నిగ్రామాలలో వినాయకచవితి ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. మామిడాకులు, తోరణాలు కట్టి వినాయక మండపాలను అలంకరించి వినాయక ప్రతిభలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

## చాగలమర్రి హెచ్ఎంపై విచారణకు అదేశించిన కడప అర్జేడి

నంద్యాల విద్య, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా పరిధిలోని చాగలమర్రి బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నిబంధనలు ఉల్లంఘించారని బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కడప అర్జేడి విచారణకు అదేశిస్తు ఉత్తర్వులు ఆర్‌సినం.2320/బి2/2022 మేరకు జారిచేశారు. వివరాల్లోకి వెళ్లితే జిల్లా ఉపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా అక్కడ పనిచేయుచున్న హెచ్ఎం విజయలక్ష్మీ కుమారుడ బ్యాటరీ బైక్‌పై అడుకొనుటకు విద్యార్థు ల పరీక్ష కేంద్రాన్ని అటస్థలంగా ఏర్పరుచుకొని పరీక్ష రాస్తున్న విద్యార్థులకు అటంకం కలిగిస్తున్నారని ఫిర్యాదుచేశారు. మధా ్యహ్నభోజనం వడ్డించేందుకు పురుషులను పెట్టడమే కాకుండా తన కారుడ్రైవర్‌కు కూడ స్కూల్‌లో ఉంచడం తీవ్ర అభ్యంతకరమని తెలిపారు.నిబంధనల ప్రకారం 50 సంవత ్సరాలలోపు పురుష ఉపాధ్యాయులకే స్కూల్‌లో అనుమతి లేనప్పుడు తన డ్రైవర్‌కు స్కూల్‌లో ఉంచడం సర్వీస్ రూల్స్ ఉల్లంఘన కిందికి వస్తుందని ఫిర్యాదుచేశారు. ఈమేరకు నంద్యాల ఉప విద్యాశాఖాధికారి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆర్జేడి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జయపాలు, జగదీష్, శేఖర్, సుందరయ్య, విజయరాణి, నాగసుందరి తదితరులు పాల్గొన్నారు.

## తీరు మార్చుకోకపోతే తిప్పలే

**గడివేముల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా పలు సచివాలయాల్లో సిబ్బంది పనితీరుపై తీవ్ర విమర్శలు రావటంతో అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో శాసనసభ్యులు కాటసాని ఈ ఆరోపణలపై తీవ్రంగా స్పందించటంతో గురువారం కరిమద్దెల సచివాలయాన్ని ఎంపీడీవో విజయసింహారెడ్డి తనిఖీ చేశారు. సమయపాలన పాటించకపోవటం, పరిధి దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయ స్థాయిలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు, వినతుల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ ఖాలీక్, ఆర్‌బీకే ఛైర్మన్ పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి తీవ్రగాయాలు



**వెలుగోడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** పట్టణంలోని చెంచు కాలనీకి చెందిన చిగుర్ల ఈదన్నపై ఎలుగుబంట్లు దాడి చేయడంతో తీవ్రగాయాలకు గురిఅయ్యాడు. గురువారం వెలుగోడు అటవీశాఖ రేంజ్ పరిధిలోని బిట్ పంగిడి సెక్షన్ పంగడి వాగు దగ్గర ఈదన్న పండ్ల సేకరణకు వెళ్ళాడు. అక్కడ సమీపంలో ఉన్న ఎలుగుబంటు మరియు పిల్ల దాడి చేయడంతో ఈదన్న తొడకు, వీపు పైభాగానా తీవ్రగాయాలు అయ్యాయి. భాధితుడుకి ప్రభుత్వ వైద్యశాలలో రపాథమిక చికిత్సలు నిర్వహించి అనంతరం మెరుగైన చికిత్స కోసం నంద్యాలకు తరలించారు.

## సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

### - వాడివేడిగా సర్వసభ్య సమావేశం



అధికారులను నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

**మద్దికెర, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు సమస్యలపై అధికారులను నిలదీశారు. మండల అధ్యక్షురాలు దొనిపిగారి అనిత, జడ్పిటిసి మురళీధర్‌రెడ్డి, ఎంపిడిఓ నరసింహమూర్తి, తహశీల్దార్ నాగభూషణంల ఆధ్వర్యంలో సర్వసమావేశం నిర్వహించారు. ఇందులో విద్యుత్, హౌసింగ్, వ్యవసాయం తదితర అంశాలపై సమావేశం జరుగగా ఎంపిటిసిలు రామకృష్ణారెడ్డి, జ్యోతిలత, రామకృష్ణా, సర్పంచ్ బురుజుల విజేయుడు, కారుమంచి మల్లికార్జునలు సమస్యలపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సమావేశాల్లో సమస్యలు చర్చలు వాటిపనితీరు ఏమయ్యాయన్నారు. సమస్యలు పరిష్కారం కానప్పుడు సమావేశాలెందుకని ప్రశ్నించారు. విద్యుత్ శాఖ అధికారులు డబ్బులు తీసుకోకుండ ఏ ఒక్క పని చేయరని ట్రాన్స్‌ఫార్మర్ మంజూరైనప్పటికీ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మద్దికెర, ఎం అగ్రహారంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, నీటిపథకాలకు సరఫరా అంతంత మాత్రమే ఉండడంతో గతంలోనే ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసేందుకు సంబంధిత శాఖాధికారులకు నిధులు వెచ్చించి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తెలిపినప్పటికీ ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. డబ్బులిచ్చినవారికే పనులు చేస్తున్నారని ఇష్టానుసారంగా ఎక్కడబడితే రోడ్లపై స్థంబాలు నాటుతున్నారని దీనివల్ల ప్రజలు, వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. స్పందించిన విద్యుత్ ఏఈ మధుబాబు మాట్లాడుతూ వెంటనే సమస్యలపై దృష్టి సారించి పరిష్కరిస్తామన్నారు. ఎంఈఓ రంగస్వామి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాడు=నేడు ద్వార ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, అభివృద్ధి చేపట్టి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఆంగ్ల బోధన ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థుల చేరికలు ఎక్కువయ్యాయన్నారు. మండలంలోని మరిన్ని పాఠశాలలతో పాటు మద్దికెరలో 2, బురుజుల 1, అంగన్‌వాడి కేంద్రాల్లో నాడు-నేడు పనులు జరుగుతున్నాయన్నారు. అనంతరం మండల వ్యవసాయాధికారిణి హేమలత మాట్లాడుతూ గతంలో రైతులు తమపంటలనుపురుగుబారిన నుండి కాపాడుకునేందుకు వివిధ రకాల స్ప్రేయర్లతో మందులు పిచికారి చేసేవారని నేడు ఆధునిక టెక్నాలజీతో డ్రోన్‌ల ద్వార మందు పిచికారి చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపుతుందన్నారు. అయితే సభ్యులు మాట్లాడుతూ కోరమాండల్‌లో ఎరువులు ఇతర ఫర్టిలైజర్స్ మందులు ఇష్టానుసారంగా అమ్ముతున్నారని ఎరువులు కొనాలంటే అవసరం లేకుండ అదనంగా వేరే వస్తువు ఏదైనా కొనాలని ఆదేశిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని ఏఓను కోరారు. ఆమె మాట్లాడుతూ వెంటనే విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మహేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు బండారు సుహాసిని, రాజగోపాల్‌రెడ్డి, ఎంపిటిసిలు వేణమ్మ, దీపిక, కాశమ్మ, పంచాయతీ, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్ ఏఈలు వెంకటేశ్వర్లు, మయాంక్, చంద్రశేఖర్, ఏపిఓ రవీంద్రనాథ్, ఐకెపిఏపిఎం సూర్యప్రకాష్, వైద్యుడు నాగేష్, పశువైద్యుడు కృష్ణానాయక్, సిహెచ్‌ఓ నిరంజన్‌బాబు, ఈఓపిఆర్‌డి మద్దిలేటి స్వామి, పంచాయతీ కార్యదర్శులు శ్రీహరి, సంజప్పతో పాటు పలు శాఖల అధికారులు వున్నారు.

# అంబరాన్నంటిన గణేషుడి సంబరాలు



విఘ్నేశ్వరునికి పూజలు చేస్తున్న సిఐ వి.శ్రీధర్

**కోడుమూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** చవితి వేడుకల్లో భాగంగా పట్టణంలోని అనేక చోట్ల మండపాలపై కొలువదీరిన గణనాథుడు రెండురోజులుగా భక్తులచేత విశేష పూజలందుకుంటున్నాడు. నిర్వాహకులు సర్వాంగ సుందరంగా వినాయక మండపాలను తీర్చిదిద్ది సంబరాలు జరుపుతుండడంతో పట్టణంలో ఎక్కడ చూసినా కోలాహలం నెలకొంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా మహిళలు, పురుషులు, చిన్నారులతో పాటు వృద్ధులు సైతం వినాయక మండపాలను చేరుకొని విఘ్నేశ్వరున్ని భక్తి శ్రద్ధలతో పూజిస్తుండడంతో ఆయా మండపాలు కళాకాంతులతో వెలుగులు విరజిమ్ముతున్నాయి. బొజ్జగణపయ్యను పూజించేందుకు వస్తున్న భక్తులకు నిర్వాహకులు ప్రత్యేక తీర్థప్రసాదాలను ఇస్తున్నారు. పట్టణంలో వాడవాడలా వినాయక విగ్రహాలను నిర్వాహకులు మండపాల్లో కూర్చొబెట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గత రెండు రోజులుగా ఉదయం నుంచి రాత్రి వరకు వినాయక మండపాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పట్టణ ప్రజలు ముఖ్యంగా మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో వినాయక మండపాలను చేరుకొని విఘ్ననాథుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు. గణేషుడి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వాహకులు పట్టణంలోని వినాయక మండపాలను ప్రత్యేకంగా అలంకరించారు. మండలపాలను శోభాయమానంగా తీర్చిదిద్దడంతో పాటు, రంగురంగుల విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబుచేయడంతో పట్టణానికి పండుగ శోభ చేకూరింది. మండపాలను తీర్చిదిద్దడంలో నిర్వాహకుల మధ్య పోటీ నెలకొనడంతో ఒక మండపాన్ని మించి మరొక మండపం ఎంతో ముస్తాబును సంతరించుకుంది. అట్టహాసంగా ఈ వేడుకలను నిర్వహిస్తుండడంతో పట్టణంలోని వీధివీధినా సందడి నెలకొంది. అదే విధంగా మండలంలోని వెంకటగిరి, వర్కూరు, పులకుర్తి, ముడుములగుర్తి, గోరంట్ల, అనుగొండ, క్రిష్ణాపురం, అమడగుంట్ల, ప్యాలకుర్తి, ఎర్రదొడ్డి, రామాపురం, కొత్తూరు, అల్లినగరం, కొత్తపల్లి, లద్దగిరి, మెరుగుదొడ్డి, కల్లపరి గ్రామాల్లో కూడా భక్తులు గణనాథులను ప్రతిష్ఠించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కాగా మూడు రోజుల పాటు పూజలు నిర్వహించి శుక్రవారం గణనాథులను నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా పట్టణంలోనూ, మండలంలోని ఆయాగ్రామాల్లోనూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ వి.శ్రీధర్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎం.విష్ణునారాయణయాదవ్ పోలీస్ సిబ్బందితో గట్టి నిఘా ఏర్పాట్లతో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఘనంగా వినాయకచవితి వేడుకలు

- వెల్దుర్తి మండలంలో కొలువైన గణనాథులు 97
- 26, గ్రామాల్లో 71 వినాయకమండపాలు ఏర్పాటు..
- గ్రామాల్లో సెప్టెంబర్ 2న, వెల్దుర్తిలో 3న నిమజ్జనం

**వెల్దుర్తి, సెప్టెంబర్1, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో బుధవారం వినాయకచవితి పండుగ వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి మండలంలో 97 గణనాథులు కొలువయ్యాయి. వాటిలో వెల్దుర్తి పట్టణంలోనే 26, గ్రామాల్లో 71 వినాయకమండపాలు ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో వేదపండతుల పూజలతో గణపయ్యలను కూర్చోబెట్టారు. ఆయా గ్రామాల్లోని భక్తులు వినాయకులను దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. వినాయక మండపాల వద్ద భక్తులందరికి అల్పాహారం, అన్నదానంతో పాటు ప్రసాదాలు అందించారు. మండలంలోని వెల్దుర్తి మినహా, గ్రామాల్లో ఈనెల2న నిమజ్జనం ఉంటుందని వెల్దుర్తి సిఐ యుగంధర్ తెలిపారు. ఈ సందర్భంగా వినాయకమండపాలను సిఐ స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు పాటించేలా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. వెల్దుర్తి ఎస్ఐ రామమోహన్‌రెడ్డి అధ్యక్షతన పోలీస్‌సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు. రాత్రి 12 గంటల తర్వాత ఎవరైనా సరే మైకు ఏర్పాటుచేసుకొని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కేసులు తప్పవన్నారు. ఆకతాయిలపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. జాగ్రత్త అని హెచ్చరించారు. ఆకతాయిలు సైలెన్సర్ లేకుండా బైక్‌రేసింగ్‌లు, ఈలలు వేస్తూ, వీధుల్లో అల్లరి చేస్తూ ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని సమాచారం. నిమజ్జనంను ప్రశాంతంగా జరిపేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

## గద్దెదిగుపోతావా....సిపిఎస్ రద్దుచేస్తావా

### -జోరువానలో ఉపాధ్యాయ సంఘాలు నిరసన

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** ఎన్నికల ముందు ఎన్నో మాయమాటలు చెప్పి ఒక్కసారి అధికారం ఇవ్వండి అని వచ్చిన వారంలో సిపిఎస్ రద్దుచేస్తానని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ఎస్టీయు సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణలు పేర్కొన్నారు. గురువారం సంజీవ నగర్ సెంటర్‌లోని జోరువర్షంలో జిల్లా ఎస్టీయు అధ్యక్ష కార్యదర్శులు అజాంబేగ్, మౌలాలిల అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినోత్సవంగా భావిస్తు నల్లబ్యాడ్జిలు, నల్లదుస్తులు, నల్లఫ్లెక్సిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2016లో ఎస్టీయు అధ్వర్యంలో 120 మందితో ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద ధర్నా నిర్వహించి పార్లమెంట్ స్పీకర్‌కు వినతిపత్రం అందించామని అనాటి ముఖ్యమంత్రులు స్పందించి సిపిఎస్ ఉద్యోగులకు గ్రాడ్యువిటి, ఫ్యామిలి పెన్షన్ మంజూరు చేశారన్నారు. మాట తప్పం, మడమతిప్పం అని చెప్పుకుంటూ అందరిని నమ్మించి ఓట్లు వేయించుకున్నారని అధికారంలోకి వచ్చి సిపిఎస్ పేరుతో జిపిఎస్ అనే కొత్త నాటకానికి తెరలేపారని ఆరోపించారు. ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షపూరిత దోరణి విడనాడాలని వారు కోరారు. ముఖ అధారిత అధార్‌కు మేం వ్యతిరేకం కాదు కానీ మా సొంత ఫోన్లలో హాజరువేయడానికి మేం వ్యతిరేకిస్తున్నాం ప్రభుత్వం హాజరుకు ప్రత్యేక డివైజులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, సుబ్బయ్య, నరసింహారావు, రామిరెడ్డి, బలరాముడు, రంగస్వామి, గురునాథ్, ప్రసాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దుకై నిరసన

**ఆదోనిలీగల్, సెప్టెంబర్01, ప్రభాతవార్త ;** సెప్టెంబర్ 1వ తేదీన ఎస్టీయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆదోనిలో మున్సిపల్ హస్కూల్ నుంచి తహసీల్దార్ ఆఫీస్ వరకు సీపీఎస్ రద్దు కోరుతూ నల్లబ్యాడ్జీలు, నల్లవస్త్రాలు, నల్ల ఫ్లెక్సీలతో శాంతియుత నిరసన నిర్వహించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, సొంత మొబైల్ ఫోన్‌లలో ముఖ ఆధారిత హాజరు నమోదు విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టులు, నోటీసులు జారీ చేయడం మానుకోవాలని, పెండింగ్ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వంకు తహసీల్దార్ వెంకటలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు నాగరాజు, లోక్యానాయక్, నరసింహులు, వీరచంద్రయాదవ్, ప్రసాద్, పద్మావతి, సుంకన్న, సుధాకర్, రామంజి, అంజి, ఉరుకుందప్ప, గోపాల్, గౌస్, మహాదేవప్ప, బసవరాజు, మనోహర్, శ్రీనివాసులు, జయరామ్, గంగనాయక్, శ్రీరాములు, ముర్తజా, జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపంపై ఉరుము పడి విద్యార్థికి గాయాలు



**ఎమ్మిగనూరు క్రైం సెప్టెంబర్ 01 ప్రభాతవార్తః** ఎమ్మిగనూరు పట్టణంలోని యళ్ళంబీడు దగ్గర ఏర్పాటు చేసిన వినాయక మండపం పై ఉరుము పడి విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల మేరకు గురువారం సాయంత్రం భారీగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్న సమయంలో మళ్ళంబీడులో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అందరు వెళ్లిపోవడం జరిగింది. అయితే కేవలం ముగ్గురు మాత్రమే వినాయ మండపంలో ఉండిపోయారు. దీంతో వినాయక మండపంపై ఉరుము పడింది. ఇందులో వికాస్ అనే విద్యార్థికి చేయి, ముఖం కాలీ తీవ్ర గాయాలు కాగా మరో వ్యక్తి నేసే నాగేస్ కు కూడ గాయాలై మరో విద్యార్థి అధిక ఉరుము శబ్దానికి స్పృహ తప్పి పడిపోయాడు. ముగ్గరిలో ఏవరికి ప్రాణ నష్టం జరగకపోవడంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. గాయాలైన విద్యార్థులను ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## స్వచ్ఛభారత్ అంబాసిడర్స్‌కు 8నెలలుగా జీతాలు లేవు..!

### :- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి

**చిప్పగిరి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేవారికే ప్రభుత్వం అన్యాయం చేస్తుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం మండల కార్యాలయంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి మరియు మండలంలోని గ్రీన్ అంబాసిడర్స్ అందరు కలిసి ఎంపిడిఓ ఫజల్ భాషకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రీన్‌అంబాసిడర్స్‌ల 8నెలలు పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వం కనీస వేతనాన్ని రూ.16వేలు చేయాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, ప్రమాద భీమా సౌకర్యం, గ్రీన్ అంబాసిడర్స్ పనిచేయుటకు బ్లౌజులు, బూట్లు, పనిముట్లు ఇవ్వాలని వీటితో పాటు స్వచ్ఛభారత్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎంపిడిఓకు వినతిపత్రం అందించామని ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ విషయమై ఎంపిడిఓ స్పందిస్తూ మీ సమస్యలను పై అధికారులకు తెలుపుతానని సమస్యలు తొందరగా తీర్చేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు గోవిందురాజులు, ఎం రవి, హెచ్ ప్రకాష్, హెచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో వినాయ చవితి

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 1సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మండలంలో ,పట్టణముతో వినాయక చవితి పండుగనుపురస్కరించుకుని బారీగా అతి పెద్ద విగ్రమాలను ఏర్పాటు చేశారు. వీటికి బుదవారము చిన్న పెద్ద పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా అందరు భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విగ్రహాలన్నింటికి అనుమతి మంజూరు చేశారు. 5 రోజుల పాటు విగ్రహాలకు పూజలు చేసిన అనంతము వాటిని అదివారము నిమజ్జనము చేయనున్నారు. ముఖ్యంగా నిమజ్జనము రోజున ఎలాంటి అల్లరులు, రికార్డింగ్ డ్యాన్సులు, డిజె గానికి ఏర్పాటు చేయరాదని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే విగ్రహాల వద్ద సినిమా పాటలు కూడా పెట్టరాదని అంక్షలు విదించారు. మొత్తంగటా విగ్రహాలు వద్ద భక్తి పారవసించాలని అదేశాలు జారీ చేశారు దీనితో ఈఏడాది గతాన్ని బిన్నంగా విగ్రహాల వద్ద భక్తి పెగిగింది.

## వాడవాడలా కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు

**దేవనకొండ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు అన్నిగ్రామాల్లో వినాయక పండుగ సందర్భంగా వాడవాడలా బొజ్జ గణపయ్యలు కొలువుదీరి పూజలందుకుంటున్నారు. వినాయకుల దగ్గర దర్శనం కోసం భక్తాదులు వచ్చి నైవేద్యం, కాయకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మండలంలో వివిధ రకాల వేషాధారణలో ఉన్న వినాయక విగ్రహాలను తిలకించేందుకు ప్రజలకు భారీగా తరలివచ్చారు. వినాయక మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## రక్తదానం చేసి..ప్రాణదాతలు అవ్వాలి..!

**హొళగుంద, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని మద్దిలింగదహళ్లి గ్రామ సర్పంచ్ సుధాకర్, ఆర్‌సిసి నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, పెద్దహరివాణం రైతు నీటి సంఘం అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని మద్దిలింగదహళ్లి గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో మద్దిలింగదహళ్లి గ్రామంతో పాటు పెద్దగోనెహాలు, ఇంగళదహాలు గ్రామాల యువకులు పాల్గొన్ని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా రక్తహీనతతో భాదపడుతున్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిసి రాష్ట్ర కార్యదర్శి రాజు, ప్రతాప్, లెజెండరీ బ్లడ్ డొనేషన్ అధ్యక్షుడు రంజాన్, పెద్ద హరివాణం యూత్‌పరమేష్, ఎల్లార్తి ఎస్‌కె గిరి, నెరణికి మరిమల్ల, రవిస్వామి, డిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున, జనసేవా సామాజిక సంస్థ ఆదోని విరుపాక్షస్వామి, సంతోష్, సందీప్, నరసప్ప, తిరుపతి, హెబ్బటం పీరా, ఇంగలదహాలు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మల్లికార్జున, పరమేష్, బసవ, వీరేష్, ఎండిహళ్లి వైసిపి నాయకులు శంకర్, చంద్ర, లక్ష్మన్న, వీరాంజినేయులు, గోవిందురెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఖాదర్‌భాషా, మంజు, రాము, శీను, శ్రీనివాసులు, చిన్నస్వామి, రంగప్ప, ప్రభుదాస్ తదితరులు పాల్గొని 40మంది దాక రక్తదాతలు రక్తదానం చేయడం జరిగింది.

## సీపీఎస్ రద్దుకై ఎంఈవోకు వినతిపత్రం

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ప్యాప్టో నేతలు ఎంఈవోకు స్వరూపకు గురువారం వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయుల పై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎన్.ప్రతాప్, జిల్లా కార్యదర్శి కె.సత్యప్రకాష్‌ల ఆధ్వర్యంలో ఎంఈవోను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే సీపీఎస్ విధానాన్ని వారం రోజుల్లో రద్దు చేస్తామని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తామని హామీ ఇచ్చారని నేటికి మూడు సంవత్సరాలు గడిచిపోయిన హామీ ప్రభుత్వం అమలుచేయడంలేదని పైగా జీపీఎస్ విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నించడం శోచనీయమన్నారు. సీపీఎస్ రద్దుకై కొన్ని సంఘాలు పిలుపునిస్తే అన్ని సంఘాల ముఖ్యనేతల పై బైండోవర్ కేసులు నోటీసులు జారీచేసి ఉపాధ్యాయ లోకాన్ని భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. ప్రభుత్వం, పోలీసులు ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలని హితవుపలికారు. ఏ సంఘం పిలుపునిస్తే ఆ సంఘం ముఖ్యనేత ముఖ్యబాధ్యులు ఎవరని తెలుసుకోవాలని పచ్చకట్టె ఒట్టికట్టె బేధం లేకుండా చర్యలుగైకొనడం సబబుకాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుంకన్న, సుధాకర్, బాలరాజు, దస్తగిరి, అబ్బాస్, లక్ష్మినాయక్, షేక్ బాషా, షరీఫ్, మల్లికార్జున, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డిపిఐ జిల్లా నూతన కమిటీ ఏన్నిక

**కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** నగరంలోని ఓ వేడుకల భవనంలో సోషియల్ డెమోక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా కర్నూలు జిల్లా నూతన కమిటీ ఆ పార్టీ అసెంబ్లీల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌డిపిఐ రాష్ట్ర అధ్యక్షులు హఫిజ్ అత్తావుల్లా ఖాన్ పర్యవేక్షనలో జరిగింది. ఈసందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు షెక్ జహంగీర్ అహమ్మద్, ప్రధాన కార్యదర్శి అమీర్ మావియా, ఉపాధ్యక్షులు షెక్ కలీల్ అహమ్మద్, కార్యదర్శిగా యం.సూపుల్లా, కోశాదికారిగా ఇంతియాజ్ అహ్మద్, మరియు సభ్యులు ఫాజిట్, ఖదర్‌బాషా, అబ్దుల్ షుక్కర్, కె ఏజాస్, అన్వర్‌బాషా, నౌమాన్లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అత్తావుల్లా ఖాన్ మాట్లాడుతూ అకలి నుండి స్వేచ్ఛా భయం నుండి స్వేచ్ఛను ప్రజలకు అందించే ఉద్దేశ్యంతో పార్టీ పనిచేస్తుందన్నారు. అందరి సామాజిక, అర్ధిక, రాజకీయ న్యాయం అందించేందుకు పార్టీ కృషిచేస్తుందన్నారు. నూతన అధ్యక్షులు జహింగీర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పార్టీ బలోపేతం కొరకు నూతన కమిటీ కృషిచేస్తుందన్నారు. అనంతరం ఎన్నికైన నూతన కమిటీని అందరు అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి

**వెలుగోడు, సెప్టెంబరు1, ప్రభాతవార్త :** వెలుగోడు పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం వినాయక చవితి వేడుక ప్రజలు, భక్తులు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయా ప్రాంతాలలో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటుచేశారు. అయా విగ్రహా మండపాల వద్ద విద్యుత్ దీపాలతో అంగరంగవైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్‌మోహన మాట్లాడుతూ వెలుగోడు పట్టణంలో 34 విగ్రహాలు, బోయరేవులలో 3, మోతుకూరులో 4, వేల్పనూరులో 6, రేగడగూడూరులో 5, అబ్దుల్లాపురంలో5, గుంతకందాలలో5, తిమ్మనపల్లెలో, మాధవరంలో 1 ఇలా మొత్తం 64 విగ్రహాల అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో నిమర్జనం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు అయన వివరించారు. విగ్రహా ఏర్పాటు కమిటీ సభ్యులు పోలీసు కేటాయించిన సమయంలో తమ వాహానాలలో విగ్రహాలు తీసుకోని బయలుదేరి పోలీసు వారికి సహకరించాలని కోరారు. వినాయక నిమర్జన ప్రాంత వద్ద ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని అక్కడ చిన్న పిల్లలకు వెళ్ళకుడదని కమిటీ సభ్యులకు తెలియజేయడం జరిగిందన్నారు. చీకటి పడకముందే అన్ని విగ్రహాలు నిమర్జన ప్రాంతానికి చేరేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## ఉచిత రేషన్ ఎగ్గొట్టొద్దు...పేదల కడుపు కొట్టొద్దు

**గడివేముల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** ఆహార భద్రతా చట్టం పటిష్టంగా అమలు చేయటంతో పాటు రేషన్ బియ్యం అక్రమ రవాణా, రీసైక్లింగ్‌పై ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిరసనగా మండల తెదేపా నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు తెదేపా మండల శాఖ అధ్యక్షుడు దేశం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్రం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా ఇస్తున్న బియ్యాన్ని ఆపి పేదవాడి పొట్టకొడుతోందని విమర్శించారు. వందల టన్నుల బియ్యం అక్రమంగా తరలిస్తున్నా...నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు ఒందుట్ల గంగాధర్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, దేశం నరేంద్రరెడ్డి, దామోదరం నాగేషులు, ఎస్‌ఏ ఫరూక్, జయరాం, ఐటీడీపీ రాజు, శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలంలో వీధివీధిన వెలసిన వినాయకుడి విగ్రహాలు

**పగిడ్యాల, సెప్టంబరు 1, ప్రభాతవార్త :** వినాయకచవితి సందర్భంగా బుధవారం పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాల్లో వినాయకచవితి ఉత్సవ కమిటీల అధ్వర్యంలో వీధివీధిన వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. పగిడ్యాల మండలం నెహ్రూనగర్, పాతకొండ ప్రాగటూరులో 19 వినాయకుడి విగ్రహాలు, పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడులో 12, అంజనేయనగర్‌లో 1, తూర్పు వనములపాడులో 1, బీరవోలులో 3, సంకిరేణిపల్లెలో 1,, పగిడ్యాల, పాలమర్రిలో 17, లక్ష్మాపురంలో 3, పడమర ప్రాతకోట, తూర్పు ప్రాతకోటలో 11, ఎం.గణపురంలో 1, ఎన్ గణపురంలో 1, మొత్తం 73 వినాయకుడి విగ్రహాలను వినాయక చవితి ఉత్సవ కమిటీ అధ్వరయంలో ఏర్పాటు చేశారు. వివిధరూపాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు ప్రజలను అకట్టుకుంటున్నాయి. నిత్యం భక్తులు వినాయుడి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రివేళల్లో వినాయకుడి విగ్రహాలవద్ద భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఎస్ఐ నాగార్జున ఉత్సవ కమిటీ సభ్యులకు వివరించారు. ఏలాంటి సంఘటనలు చోటుచేసుకున్నా కమిటీ సభ్యులు బాధ్యత వహించవలసివుంటుందని ఎస్ఐ నాగార్జున తెలిపారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**ఆస్పరి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** మండలంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ గ్యాస్ ప్రొప్రైటర్ హరి నరేష్ సూచించారు. గురువారం స్థానిక ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో 63వ ఇండియన్ ఆయిల్ దినోత్సవాన్ని ఇండియన్ గ్యాస్ వినియోగదారులు, మండల ప్రజలు ఘనంగా జరుపుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఈ పథకం కింద గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసేవారన్నారు. ఇప్పుడు కుల, మతాలకు అతీతంగా దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న పేదవాందరికి గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు చెప్పారు. తెల్ల రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, ఫోన్‌నంబరు కలిగి ఉండాలని మరిన్ని వివరాలకు ఇండియన్ గ్యాస్ ఆఫీస్ నందు లేదా 9959162584ను సంప్రదించాలని కోరారు.

## ఎరువుల అక్రమాలకు పాల్పడితే లైసెన్సు రద్దుచేస్తాం

### - ఏడిఏ మహమ్మద్‌ఖాద్రి

**మంత్రాలయం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మండలంలోని ఎరువుల డీలర్లు ఎరువులు, క్రిమి సంహారక మందులు రైతులకు విక్రయించడంలో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు వారి లైసెన్సులు రద్దు చేస్తామని ఏడిఏ మహమ్మద్‌ఖాద్రి అన్నారు. గురువారం మంత్రాలయంలోని రైతుభరోసా కేంద్రంలో ఎరువుల డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను రైతులకు ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని తెలిపారు. ఈ-పాస్ మెషన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని పేర్కొన్నారు. ఓ-ఫార్మ్ లేకుండా ఎటువంటి ఎరువులను విక్రయించకూడదని వెల్లడించారు. ఒక రైతుకు పొలాన్ని బట్టి మాత్రమే ఎరువులను ఇవ్వాలన్నారు. రైతులకు ఎరువులు విక్రయించినప్పుడు రైతులకు తప్పకుండా రషీదు ఇవ్వాలన్నారు. రషీదుపై రైతు, డీలర్ సంతకం తప్పకుండా ఉండాలని స్పష్టం చేశారు. కాబట్టి డీలర్లందరూ వ్యవసాయశాఖ సూచనలకు లోబడే ఎరువులను విక్రయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గణేష్, డీలర్లు చంద్రన్నగౌడ్, కోటేశ్వర్‌రెడ్డి, ఉరుకుంద, వెంకటేష్, భీంరెడ్డి, కాంత్‌రెడ్డి, రాముడు, నరసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**మహానంది, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన నాగశేషుడు (39)పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలుచేయాల్సిందే

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** రాష్ట్రవ్యాప్తంగా 1.85 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి అనాడు ప్రతిపక్ష నేతగా మ్యానిఫెస్టోలో చేర్చి పాదయాత్రలో గల్లి గల్లీ తిరిగి ఇచ్చిన హామి మేరకు సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలుచేయాల్సిందేనని జిల్లా కలెక్టర్‌కార్యాలయం మందు మహాత్మగాంధీ విగ్రహం ఎదుట ఎస్టీయు కర్నూలు జిల్లాశాఖ అధ్వర్యంలో నల్లదుస్తులు, నల్లబ్యాడ్జిలు ధరించి మోకాళ్ళపై కూర్చొని నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, జిల్లా ప్రధాన కార్యదర్శి పికె జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి అనాటి ప్రతిపక్షనేతగా ఎన్నికల మ్యానిఫెస్టోలో, పాదయాత్రలో ఒకవారంతో సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలుచేస్తామని హామిఇచ్చారు. కానీ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాఉ గడిచిన కూడ కమిటీల పేరుతో కాలయాపన చేస్తు సిపిఎస్ స్థానంలో జిపిఎస్‌ను అమలుచేస్తామనడం దుర్మార్గం అన్నారు. రాజస్తాన్, చత్తీష్‌గడ్ రాష్ట్రాలలో సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలుచేస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగుల సామాజిక భద్రత దృష్ట్యా వెంటనే సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలుచేయాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, గోవిందు, ముదాషిర్, వుశేన్‌మియా, ముర్తుజావలి, ఇమ్మానియేలు, సుధీర్, నారాయణ, పాలయ్య, వెంకటరాముడు, రఫీ, భాస్కర్, దేవదాసు, గోవింద్‌నాయక్, హనుమంతు, శేఖర్, రామాంజనేయులు, ఉస్మాన్ నాగేశ్వర్‌రావు, నాగరాజు, పెద్దయ్య పాల్గొన్నారు.

## ఉచిత రేషన్ ఎగ్గొటోద్దు - పేదల కడుపుకొట్టోద్దు

### - ఆహారభద్రత చట్టం నీరుగార్చిన వైసీపీ

**నంద్యాల విద్య, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆహారభద్రత చట్టం పటిష్టంగా అమలుచేయకుండా వైసీపీ ప్రభుత్వం నీరుగారుస్తుందని పట్టణ టిడిపి నాయకులు అరోపించారు. గురువారం పట్టణంలోని టిడిపి నాయకులందరు సుద్దలపేటలో రేషన్‌షాపు వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు కలీల్, మండల కన్వీనర్ గురునాధ్‌రెడ్డి, శ్రీరాములు, కౌన్సిలర్లు జైనాబి, శ్రీదేవి, రాంగోపాల్‌రెడ్డిల అధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆహారభద్రత చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం తూట్లుపొడిచి పేదవాడికి రేషన్ పంపిణి నిలిపివేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎంజికెవై పథకం కింద ఉచితంగా ఇస్తున్న బియ్యంను ఎప్రిల్ మాసం నుంచి రద్దుచేశారన్నారు. రేషన్‌బియ్యం అక్రమార్కుల నుంచి విదేశాలకు ఎగుమతులను వైసీపీ నాయకులు చేస్తున్నారని అరోపించారు. రేషన్ అక్రమ రవాణా అరికట్టి రేషన్‌కార్డుదారులందరికి బియ్యం సరఫరా చేయాలని కోరారు. వినతులతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటి తహాశీల్దార్‌కు ఇచ్చారు. కార్యక్రమంలో పలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బ్రోటనవేలు గోరుపై వైయస్ఆర్ చిత్రం

**నంద్యాల విద్య, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలోని ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ బ్రోటనవేలు గోరుపై వైయస్ఆర్ చిత్రాన్ని వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. మైక్రో అర్ట్‌లో సిద్దహస్తుడైన కోటేష్‌కు తను గీసిన చిత్రాలకు గిన్నిస్‌బుక్కులో కూడ తనపేరు నమోదుచేసుకున్నారు. నేడు వైయస్ఆర్ వర్ధంతి సందర్భంగా చిత్రాన్ని బ్రోటవేలు గోరుపై వేసి అందరిని అబ్బురపరిచారు. గతంలో కూడ ఈతను గీసిని చిత్రాలకు అనేక బహుమతులు, అవార్డు లభించాయి. ఒక అద్భుతమైన కళాఖండంగా గీసిన చిత్రాలు చాల ప్రాచుర్యాన్ని పొందాయి. ఇతని శిష్యురికంలో చాల మంది యువకులు ఈ కళను నేర్చుకునేందుకు అసక్తిచూపుతున్నారు. గతంలో పెయింటర్స్ కూడ ఈకళకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారని ఆయన తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఆరోగ్య శాఖ అధికారి

**తుగ్గలి,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రామగిడ్డయ్య గురువారం ఆకస్మికతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని రికార్డులు, మందులను పరిశీలించారు. ఆసుపత్రిలోని సిబ్బంది విధులకు క్రమం తప్పకుండ వస్తున్నారా..లేదా..అని డాక్టర్ ప్రవీణ్‌కు మార్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలోని వసతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్టు రమేష్, ఏఎన్ఎంలతో పాటు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే


ఉత్సవ కమిటీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**నందికొట్కూరు,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** కులమతాలకు అతీతంగా అందరు కలిసి జరుపుకునే వినాయక చవితి ఉత్సవాల అనంతరం జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా జరుపుకోవాలని ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ తెలిపారు. గురువారం గణేష్ నిమజ్జన కార్యక్రమం వేడుకకు హాజరు కావాలని ఉత్సవ కమిటీ వారు ఎమ్మెల్యేను కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు నిమజ్జన కార్యక్రమం కమిటీ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం చోట అన్ని ఏర్పాటు ముందుగా చేసుకోవాలని, రాత్రి పొద్దు పోయేంత వరకు కాకుండా సకాలంలో ముగిసేలా చూడాలని, తాను తప్పక హాజరవుతానని, మీకు అన్ని సహకారాలు అంధిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సాయిరాం కళాశాలల అధినేత సుధాకర్‌రెడ్డి, అలువాల బాలయ్య, రంగారెడ్డి, దేశెట్టి శ్రీనువాసులు, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన వేడుకలు ప్రశాతంగా జరుగేలా చర్యలు


మాట్లాడుతున్న జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి

**పాములపాడు,సెప్టెంబరు1,ప్రభావార్త :** గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాతంగా జరుగేలా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు డివిజన్ పోలీస్‌సిబ్బందిని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆత్మకూరు డివిజన్ పోలీస్ సిబ్బందికి సూచించారు.ఎర్రగూడూరు గ్రామంలోని శ్రీశైలం కుడిప్రధాన కాల్వ వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ఘాట్‌ను ఎస్పీ పరిశీలించారు.జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.నిమజ్జన ఘాట్‌కు ఆత్మకూరు,పాములపాడు మండలాల నుంచి వినాయక విగ్రహాలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు.జిల్లా ఎస్పీ వెంట ఆత్మకూరు డియస్పీ శృతి,సిఐలు సుబ్రమణ్యం,సుధాకర్‌రెడ్డి,పాములపాడు ఎస్ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యస్‌అర్‌బిసి కాలువలో పడి వ్యక్తి మృతి


మృతి చెందిన రమేష్

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** పట్టణ శివారుల్లో యస్‌అర్‌బిసి కాలువ పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం కోవెలకరుంట్లలో చోటు చేసుకుంది. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల పట్టణంలోని సుంకులమ్మ గుడి వద్ద ఉన్న రమేష్ (35) అనే వ్యక్తి పట్టణ వివారుల్లో ఉన్న సాయి బాబా గుడి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న యస్‌అర్‌బిసి కాలువలో పడి మృతి చెందాడని యస్ఐ చం ద్రశేఖరరెడ్డి చెప్పారు.

## వికలాంగుడికి విద్యుత్ మోటారు సైకిల్ విరతణ చేసిన యంపి

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** సంజామల మండలానికి చెందిని వికలాంగుడికి నంద్యాల యంపి పోచా బ్రహ్మానందరెడ్డి విద్యుత్ మోటారు సైకిల్‌ను వితరణ చేశారు. మండల పరిదిలోని పేరుసోమల గ్రామానికి చెందిన చింతమాను పక్కిర కుమారుడు చింతామన నవీన్ కుమారు స్థానిక మండల ఉపాధ్యక్షులు చిన్నబాబు కోరిక మేరకు యంపిపి పోచా బ్రహ్మానం దరెడ్డిఈసైకిల్ సహాయం చేశారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తా ; ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



**ఆదోనిలీగల్, సెప్టెంబర్01, ప్రభాతవార్త ;** ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా చర్యలు తీసుకుంటామని ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మహాత్మాగాంధీ నగర్ ఏరియాలో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గడపకు తిరుగుతూ వార్డులో డ్రెయినేజీ కాలువలు, వీధిదీపాలు, రోడ్లను పరిశీలించారు. ప్రతి గడపకు వెళ్లి వారి యొక్క సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిపొందిన ప్రజలు సంతోషంగా తమకు ఆహ్వానం పలుకుతున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజల పక్షాన నిలబడిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు సక్రమంగా పథకాలు అందించకుండా కాలయాపన చేయడం జరిగిందన్నారు. దీంతో ప్రజలు ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 90 శాతం వరకు ప్రభుత్వ పథకాలను మూడేళ్ల పాలనలో ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఇందులో అమ్మ ఒడి, విద్యాదీవెన, కాపు నేస్తం, పింఛన్‌ల పెంపు, రైతు భరోసా, కులవత్తుల వారికి చేయూతనందించడం జరిగిందన్నారు. వాలంటరీ వ్యవస్థ, సచివాలయాల వ్యవస్థతో గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఆదోని పట్టణ అధ్యక్షుడు బి.దేవా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుసూదన్, వార్డు ఇన్‌చార్జి కౌన్సిలర్ లక్ష్మిదేవి, చంద్రశేఖర్‌రెడ్డి, మురళీరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, చిన్న చలపతి, డైరెక్టర్ రేణుకా, మంజుల, శ్రీలక్ష్మి, జిలేక, శ్రీదేవి,, హౌసింగ్ అధికారులు మూర్తి, రమేష్, చిన్నరామక్రిష్ణ, మధు, ఫయాజ్ , ఆర్టీసీ రహీం తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మృతి


మృతిచెందిన హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జునుడు(ఫైల్‌ఫోటో)

**చిప్పగిరి,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జున(56)ఆకస్మికంగా మృతిచెందడం జరిగింది. గూడూరు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జునుడు నంద్యాల త్రీటౌన్‌లో విధులు నిర్వహిస్తూ గత నెల 13న చిప్పగిరికి బదిలీ అయ్యారు. మంగళవారం చిప్పగిరి చెక్‌పోస్టులో రాత్రి 10.30గంటల వరకు విధులు నిర్వహించి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి విశ్రాంతి గదిలో నిద్రించడం జరిగిందని, ఉదయం తోటి కానిస్టేబుల్ అతనిని నిద్ర నుండి లేపడానికి ప్రయత్నించగా హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జునుడు మృతిచెంది ఉన్నాడని చిప్పగిరి ఎస్ఐ మల్లికార్జున,పోలీసులు విలేకర్లకు తెలిపారు. మృతుడికి భార్య,ఇద్దరు కూతుళ్ల ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. విషయం తెలుసుకున్న ఆలూరు సిఐ ఈశ్వరయ్య హుటాహుటిన చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని గుండెపోటుతో మృతిచెందిన హెడ్‌కానిస్టేబుల్ భౌతికదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ ఈశ్వరయ్య,ఎస్ఐ మల్లికార్జునలు మాట్లాడుతూ హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జునుడు కుటుంబానికి అన్నివిధాల సహకారం అందిస్తామని పేర్కొన్నారు. మృతదేహాన్ని వారి సొంత గ్రామానికి పంపినట్లు తెలిపారు.

**మృతుని కుటుంబానికి జిల్లా ఎస్పీ రూ. 25వేలు ఆర్థిక సహాయం :** మండల కేంద్రమైన చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జునుడు గుండెపోటుతో మృతిచెందిన సంఘటన తెలుసుకున్న జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ హెడ్‌కానిస్టేబుల్ అంత్యక్రియలకు రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని అందచేసినట్లు సిఐ ఈశ్వరయ్య,ఎస్ఐ మల్లికార్జునలు బుధవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లికార్జునుడు కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఉద్యోగంతో పాటు ఆయనకు రావాల్సిన అన్నింటినీ ప్రభుత్వం నుండి తెప్పిస్తామన్నారు.

## పారిశుధ్య నిర్వాహణపై జిల్లా వైద్యాధికారి అసంతృప్తి


వైద్యశిభిరంలో ఓపిని పరిశీస్తున్న జిల్లా వైద్యాధికారి

**జూపాడుబంగ్లా, సెప్టంబర్1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని అంబేద్కర్ సాంఘీక సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు తీవ్ర జ్వరాలు అనే పతాకశీర్షికన పత్రికల్లో ప్రచురితమైన వార్తలకు జిల్లా అధికారులు స్పందించారు. బుధవారం నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ గురుకుల పాఠశాలను సందర్శించారు. ముందుగా వసతి గృహంలో చేపట్టిన పారిశుద్యం పనులను పరిశీలించిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. డార్మెటరీలకు ఉండే కిటికీలకు మెస్ లేకపోవడం, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై ఆయన పారిశుద్య కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో పారిశుద్యం లోపించడం వల్ల విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. డాక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరంలో జ్వరాలతో బాధపడుతున్న విద్యార్థులకు రక్తపూత నమూనాలు సేకరించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాడ్ తదితర పరీక్షలు చేశారు. డెంగ్యూ, మలేరియా, టైఫాడ్ జ్వరాలు లేనట్లు రిపోర్టులు రావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ వాతావరణ మార్పు వల్ల విద్యార్థులకు వైరల్ ఫీవర్సు వచ్చాయన్నారు. రెండవ రోజు గురువారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించగా కొత్త కేసులు ఏవి నమోదు కాలేదని వైద్యాధికారి గంగాధర్ తెలిపారు. వైద్యశిభిరాన్ని రాత్రింబవళ్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం పాఠశాలలో జ్వరాలు అదుపులోనే ఉన్నాయన్నారు. పాఠశాల పరిసరాలల్లో ఫైరథిన్ మందును ఫిచ్చికారి చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలో జిల్లా మలేరియా అధికారి వరప్రసాదరెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ కాంతారావు నాయక్,సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, డాక్టర్ గంగాదర్, సిహెచ్ఓ వహాభ్ , సూపరివైజర్లు రాముదు, విజయలక్ష్మి, ఈఓపిఆర్‌డి మణిమంజరి, ప్రిన్సిపల్ రాజు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## తొలి పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి



**అవుకు,సెప్టెంబర్1,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని చిన్నబడి వద్ద ఉన్న గణేషుడి విగ్రహానికి బుధవారం ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి తొలి పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం కెబియన్ స్కూల్ వద్ద ఉన్న మరియు కోట వీధిలో ఉన్న గణేషుడి విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరికి ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే విఘ్నేశ్వరుడి అనుగ్రహంలో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి ప్రజలందరికి సకల శుభాలు కలగాలన్నారు.విజయాలు సిద్దించాలని,గణనాధుడి కరుణకటాక్షాలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో అవుకు గ్రామ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి,వైసీపీ నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి,పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,జయచంద్రారెడ్డి మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాంపల్లి సర్పంచ్ ఇంట్లో చోరీ


దొంగతనం జరిగిన తీరును పరిశీలిస్తున్న ఎస్ఐ

**తుగ్గలి,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపల్లి సర్పంచ్ మునీంద్ర ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడినట్లు సర్పంచ్ తెలిపారు. ఆగస్టు 27న ఇంటికి తాళాలు వేసి సమీప బంధువైన ఒక వ్యక్తిని ఇంటికి కాపలాగా ఉంచి కుటుంబ సభ్యులతో కలిసి కన్యాకుమారి మధురైతో పాటు పలు ప్రాంతాల్లో టూరుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. అయితే 31న బుధవారం రాత్రి దొంగలు ఇంటి వద్దనే ఉన్న ట్రాక్టర్ ఉన్న లిప్టు రాడ్,స్పానర్లతో తలుపుల గడెను పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి సుమారు రూ.10లక్షలపైగా డబ్బు,3తులాల బంగారు,2తులాల వెండి ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై తుగ్గలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించినట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అకస్మిక తనిఖీ

**కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని పలు విభాగాల ఓపి, స్కానింగ్ విభాగాలను తనిఖీచేసినట్లు అడిషనల్ డిఎంఇ అండ్ సూపరింటెండెంట్ డా.నరేంద్ర తెలిపారు. ఈసందరభ్బంగా ఆయన మాట్లాడుతూ అసుపత్రి అత్యసర విభాగం, ఓపిలు, డివిఎల్, ఈఎన్‌టి, మెడికల్, అర్థో, సిటి, ఎంఆర్ఐ స్కానింగ్, 24, 33 ల్యాబ్ విభాగాలు తనిఖీచేసినట్లు తెలిపారు. 24 అవర్స్‌లోని రికార్డులను పరిశీలించి అనంతరం టెక్నిషియన్, సిబ్బంది ఏవరైనా రాత్రి డ్యూటిలో లేరని సమాచారం ఉంటే తొలగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి.ప్రభాకర్‌రెడ్డి, సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, ఎఆర్ఎంఓ డా.వసుధ, నోడల్ అఫీసర్, అసుపత్రి అడ్మిస్ట్రేటివ్ డా.శివబాల నగంజన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి-గుంటూరు రైలు కోవెలకుంట్లలో అపించండి - కేంద్రహోంమంత్రికి వినతి

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** తిరుపతి-గుంటూరు రైలును కోవెలకుంట్ల వద్ద స్టాపింగ్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ సహమంత్రి,కిషన్‌రెడ్డి బిజేపి నాయకులు వినతి పత్రము సమర్పించారు.గత రెండు రోజులు క్రితము కిషన్‌రెడ్డి శ్రీశైలంకు రావడముతో కోవెలకుంట్ల చెందిన బిజేపి నాయకులు శివకృష్ణఫయాదవ్, ఓబిసి జిల్లా ప్రదానకార్యదర్శి సీతారామయ్యలు అయనను కలిసి వినతి



పత్రము సమర్పించారు. ఈసందర్భముగా వారుమాట్లాడతూ ఈ రైలు కోవెలకుంట్ల మీదుగా వెళ్లతున్న ఇక్కడి స్టాపన లేకపోవడముతో ప్రయాణిలకు చాల ఇబ్బందులు పడతున్నారని చెప్పారు. ఈఇక్కడ స్టాప్ చేయడము 6మండలాలకు అవకాశము ఇచ్చినట్లు అవతుందని కావున దక్షి మద్య రైల్వే అదికారులతో చర్చించి కోవెలకుంట్ల వద్ద స్టాపి ంగ్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు.

## రైల్వే ఎస్ఐగా రామస్వామి బాధ్యతల స్వీకరణ


రైల్వే ఎస్ఐ రామస్వామి

**ఆదోనిలీగల్, సెప్టెంబర్01, ప్రభాతవార్త :** రెండవ ముంబాయిగా పేరొందిన ఆదోని రైల్వేస్టేషన్ జీఆర్‌పీ ఎస్ఐగా రామస్వామి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సుబ్బరాయుడు మంత్రాలయంకు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రామస్వామి గుంతకల్ రైల్వే డివిజన్ ఎస్పీ ఆదేశాల మేరకు సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్ఐ రామస్వామి మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వే ప్రయాణికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం తమకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తామని ఎస్ఐ చెప్పారు.

## వినాయక ఘాట్ ఏర్పాట్లపై పరిశీలన



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** వినాయక నిమజ్జనం సందర్భంగా నంద్యాల పట్టణంలో వినాయక ఘాట్‌లో ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అడిషనల్ ఎస్పీ అడి ్మన్ ఆర్ రమణ, ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, తహశీల్దార్ బాయకాటి శ్రీనివాసులు, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, సిఐలు ప్రభాకర్‌రెడ్డి, నరేష్, మురళీమోహన్‌రావులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఘాట్‌లో ఎలా ఏర్పాట్లు చేసుకోవాలి అన్న విషయాలపై అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇప్పటికే వినాయక ఘాట్‌లో వినాయకనిమజ్జనాలు జరుగుతున్న సందర్భంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఘాట్ చుట్టు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని అదేశాలు జారీచేశారు. గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనం సమయంలో వినాయకున్ని ఊరేగింపు సమయంలో ప్రశాంతంగా నిమజ్జనం జరిగే చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో డిఇ జయభారత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలో కొలువు దీరిన గణపయ్యలు



**నందికొట్కూరు,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగను పురస్కారించుకొని పట్టణంలో వాడవాడలో బొజ్జ గణపయ్యలు కొలువు దీరి పూజలు అందుకుంటున్నారు. బుధవారం తెల్లవారుజాము నుండే అత్యంత వైభవంగా అలంకరించిన మండపాలలో స్వామివార్లు అశీనులయ్యారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. విద్యానగర్, సంఘయ్యపేట, సాయిబాబపేటలో ఏర్పాటు చేసిన విగ్రహాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పట్టణంలో మొత్తం 64 వి గ్రహాలు ఏర్పాటు చేసినట్లుగా గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు తెలిపారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేశారు.

## వైభవంగా వినాయకచవితి వేడుకలు,



**ఓర్వకల్లు,సెప్టెంబర్1,ప్రభాతవార్త;** సకాలంలో వర్షాలు కురిపించి సమవృద్దిగాపంటలు పండేలా ప్రజలు అందరుసుఖ సంతొషలతో వుండేలా దీవించి,వారి విఘ్నాలు తొలగించి విజయాలను అందించవయ్యా ఆదిదేవుడా అంటూ భక్తులు గణనాథుడ్ని వేడుకున్నారు. వినాయక చవితి పర్వదినాన్నిపురష్కరించుకుని బుదవారం మండలంలోని ఓర్వకల్లు,హుసేనాపురం,నన్నూరు,సోమయాజుల పల్లె,కొంతలపాడు తదితర గ్రామలలో వాడవాడలాగణనాథులు కొలువుదీరారు.భక్తులు ఆదిదేవుడికి ఉండ్రాళ్లు,కుడుములు,నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మా విఘ్నాలుతొలగించు విఘ్నేష అంటూ వేడుకున్నారు.గణేష్ నిమజ్జన సమయంలోతీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉత్సవ కమిటీ నిర్వహకులకు ఎస్ఐ మల్లికార్జునపలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## జూపాడుబంగ్లా పిహెచ్‌స్సీని తనఖీ చేసిన విజిలెన్స్ అధికారు అధికారులు



**జూపాడుబంగ్లా , సెప్టంబర్ 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జూపాడు బంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం విజిలెన్స్ ,ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పనితీరు, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో నాలుగు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నదీ లేనిది పరిశీలించారు. ఆస్పత్రిలో నిత్యం వస్తున్న రోగుల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి రికార్డులను క్షుణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అసిస్టెంట్ జీయాలజిస్టు సిద్దయ్య, ఏఈ మధుసూధన్‌రావు, ఎస్ఐ జయన్న, కానిస్టేబుల్ రామచంద్ర, హోమ్‌గార్డు ఆంజనేయులు పాల్గొన్నారు. విజిలెన్స్ అధికారులు తనిఖీ సమయంలో వైద్యాధికారి గంగాధర్,సూపర్‌వైజర్లు రాముదు, ఎస్‌వి లక్ష్మమ్మ, ఫార్మసిస్టు పార్వతి, స్టాఫ్‌నర్సు పుష్పా తదితరులు ఉన్నారు.

## మహానంది క్షేత్రంలో ఘనంగా ఋషిపంచమి వ్రతం


సప్తకళశంలను అలంకరణ చేసిన వేదపండితులు

**మహానంది, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో ఋషిపంచమి వ్రతం ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ చేసి సప్తకలశం స్థాపించి ఇందులో కశ్యప, అత్రి, భరధ్వాజ, విశ్వామిత్ర, గౌతమ, వశిష్టి, జమదగ్ని మొదలగు సప్తరుషులను అవాహనాధి ఉపచారములు చేసి అనంతరం యమునాదేవిని అర్పించి అరుంధతి పూజలను నిర్వహించారు. భక్తులు,స్థానికులు పాల్గొన్నారు. పరోక్షసేవలో అన్‌లైన్ ద్వారా భక్తులు పాల్గొన్నట్లు అలయ అధికా రులు తెలిపారు.

## భూ సమస్యలు త్వరతగతిన పరిష్కరించండి

**- సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్**

**నంద్యాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** భూసమస్యలు పరిష్కరిం చడమే సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని ఆ దిశగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి గడువులోపల రీసర్వే కార్యక్రమాన్ని పూర్తిచేయాలని సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ అన్నిజిల్లాల కలెక్టర్లను అదేశించారు. నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, జేసి నారపురెడ్డి మౌర్య, డిఆర్వో పుల్లయ్యలు పాల్గొన్నారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుంచి విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నా రు. కొన్ని సంవత్సరాలుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేకార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి లక్ష్యం మేరకు గ్రౌండ్ ట్రూతింగ్ చేయాలని అధికారులను అదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. భూ రికార్డుల సవరణ 22ఎ మ్యూటేషన్ కోసం అందిన దరఖాస్తులపై విఆర్‌ఓలు, తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిశీలించాలన్నారు.

## ఎంపిపి మృతి పార్టీకి తీరనిలోటు

**- మంత్రి గుమ్మనూరు జయరాం**


భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మంత్రి జయరాం

**ఆలూరు,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** ఆలూరు ఎంపిపి బూర్ల సుభాషిణి అకస్మిక మృతి వైకాపా పార్టీకి తీరనిలోటని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆలూరు పట్టణంలోని కోయనగర్‌లోని ఎంపిపి నివాసం నందు ఎంపిపి సుభాషిణి భౌతికకాయానికి మంత్రి జయరాం నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎంపిపి బూర్ల సుభాషిణి వైకాపా పార్టీకి ఎనలేని సేవలందించి ఆలూరు మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. వారి కుటుంబానికి వైసిపి పార్టీ,తాము అండగా ఉంటామని మంత్రి పేర్కొన్నారు. మంత్రితో పాటు ఆలూరు వైకాపా ఇంచార్జ్ నారాయణస్వామి, దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,జడ్‌పిటిసి ఏరూరు శేఖర్,మండల కన్వినర్ వీరేష్, పాల్గొన్నారు.

## తెలుగుగంగ కాల్వలో పడి వ్యక్తి మృతి

**బండిఆత్మకూరు,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** తెలుగుగంగ కాల్వలో ప్రమాదవశాత్తుపడి చిన్నదేవులాపురం మజర గ్రామమైన బర కల కాలనీకి చెందిన కొడగంటి పెద్ద పెద్దన్న, సుంకమ్మల కుమా రుడు కొడగంటి పెద్దిరాజు (32) అనే వ్యక్తి మృతిచెందారు. బుధ వారం గ్రామానికి చెందిన పెద్దిరాజు అవులమందను మెపుకుంటూ నీరు దప్పికికావడంతో తెలుగుగంగ కాల్వవద్దకు వెళ్లారు. అక్కడ నీళ్ళ ప్రయత్నంలో ప్రమాదవశాత్తు కాలుజారి ప్రవాహంలో గల్లంతు అయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలుగుగంగ కాల్వ వెంట వెతికే ప్రయత్నం చేశారు. అయితే ప్రమాద సమయంలో సుమారు 5 వేల క్యూసెక్కుల నీరు రావడంతో వెతకడానికి ఇబ్బందిగా మారింది. ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో ప్రధాన కాల్వలోని నీటిని పూర్తిగా తగ్గించారు. మరసటిరోజు గురువారం జిసిపాలెం గ్రామ సమీపంలో మృతదేహాన్ని గుర్తించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు ఎస్ఐ బాబు కేసునమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య సుశీల, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు.

## బొమ్మిరెడ్డిపల్లిలో పట్టపగలు చోరి

**- మూడున్నర తొలాల బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి కడియాలు అపహారణ..**


బీరువాలో చెల్లాచెదురుగా పడిన దుస్తులు

**వెల్దుర్తి,సెప్టెంబర్1,ప్రభాతవార్త :** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామం జాతీయరహదారి ప్రక్కన ఉన్న ఇంట్లో బుధవారం పట్టపగలు చోరి జరిగిన సంఘటన చోటుచేసుకుంది.బాధితుల వివరాల మేరకు పొలాని కూలీపనులకై రైతు బొగ్గుల పామయ్య తో పాటు కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లారు.ఇదే అదనుగా భావించిన గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువాలో ఉన్న దాదాపు మూడున్నర తులాల బంగారు ఆభరణాలు,15 తులాల వెండి కడియాలు అపహరించుకు పోయారు.పా మయ్య కుమారు డు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగులగొట్టబడి ఉండడంతో పొలానికి వెళ్లిన కుటుంబసభ్యులకు,పోలీసులకు సమాచారం ఇచ్చారు.విషయం తెలుసుకున్న వెల్దుర్తి సిఐ యుగంధర్,ఎస్సై రామమోహన్‌రెడ్డి చోరి జరిగిన ఇంటిని పరిశీలించారు.క్లూస్‌టీంను పిలిపించి దర్యాప్తు చేపట్టారు.బొగ్గుల కళ్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.